RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:105 THURSDAY ,SEPTEMBER 24,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :105 గురువారం, సెప్టెంబర్ 24, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# చక్కెర చేదు.. ఉల్లి ఘాటు..

## మంట పుట్టిస్తున్న నిత్యావసరాల ధరలు.!

**మంట పుట్టిస్తున్న నిత్యావసరాల ధరలు.!**
**లబోదిబోమంటున్న సామాన్యులు, మధ్యతరగతి వర్గాలు**
**వంటింట్లో పెరిగిన బడ్జెట్ భారం.. అదుపు చేయాలని విజ్ఞప్తి**



తెలంగాణ పత్రిక ప్రతినిధి:రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల మంట సామాన్యుడిని కోలుకోలేని దెబ్బతీస్తోంది. రోజురోజుకూ పెరుగుతున్న ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాల బతుకుచిత్రం అతలాకుతలమవుతోంది. రోజూ వాడే ప్రాథమిక సరుకుల ధరలు సైతంమిగతా2లో

## 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పేదల ఇంట ఆనందాల వెలుగులు

# రేవంత్ రెడ్డి సర్కార్ పాలనపై ప్రశంసల జల్లు.!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో కొండంత ఆశను, నమ్మకాన్ని నింపుతున్నాయి. ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ హామీని నెరవేరుస్తూ, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న తీరుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. కరెంటు బిల్లు కట్టని సంతోషం: గృహజ్యోతితో నెలకు 200 యూనిట్లు ఉచితం! పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన 'గృహజ్యోతి' పథకం ప్రతీ ఇంట వెలుగులు నింపుతోంది. ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడంతో, జీరో బిల్లులు చూసి సామాన్యుల మిగతా2లో

# అక్రమ రైస్ మిల్లర్లపై ప్రభుత్వం ఉక్కుపాదం




## గోదాముల కొరత వేధిస్తున్నా వెనక్కి తగ్గని యంత్రాంగం

## రైతుల ధాన్యం భద్రత, బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి

తెలంగాణ పత్రిక ప్రతినిధి:రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మిల్లింగ్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడుతున్న అక్రమ రైస్ మిల్లర్లపై ప్రభుత్వం తీవ్రస్థాయిలో ఉక్కు పాదం మోపుతోంది. ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టిస్తున్న వారిపై, కస్టమ్ మిల్లింగ్ బియ్యం (CMR) బకాయి లు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లులపై అధికారులు ఉక్కుపాదం మోపు తూ చర్యలు వేగవంతం చేశారు.

**గోదాముల కొరత వేధిస్తున్నా తగ్గని చర్యలు**

ఒకవైపు రాష్ట్రంలో కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ చేయడానికి 'గోదాముల కొరత ప్రభుత్వాని వేధిస్తోందా?' అనే ప్రశ్న లు వ్యక్తమవుతున్నప్పటికీ, నిబంధన లు ఉల్లంఘించే మిల్లర్ల మిగతా2లో



## తెలంగాణకు కర్ణాటక సీఎం గుడ్ న్యూస్

# జూరాలకు నీటి విడుదలకు ఓకే

**జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక అంగీకారం**
**విడతల వారీగా 3 టీఎంసీలు ఇచ్చేందుకు సీఎం డీకే శివకుమార్ సుముఖత**
**బెంగళూరులో కర్ణాటక సీఎంతో తెలంగాణ మంత్రుల బృందం భేటీ**
**జూరాల కింద రైతుల ఇబ్బందులను వివరించిన మంత్రులు జూపల్లి, శ్రీహరి**

తెలంగాణ పత్రిక: తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందిం చింది. విడతల వారీగా 3 టీఎంసీల నీటిని ఇచ్చేందుకు అంగీకారం తెలిపి ంది. ఈ నిర్ణయంతో ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా రైతులకు 2లో

# సర్‌'పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే

# ఎలాంటి అనుమానాలొద్దు




తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఎస్ఐఆర్ నిర్ణయాలపై ఇద్దరు ఈసీ సభ్యులు 14 సార్లు అభ్యంతరాలు తెలిపారన్న మీడియా కథనం- ఈసీ తీరుపై కాంగ్రెస్, సీపీఎం విమర్శలు- రాజకీయ పార్టీల విమర్శలపై క్లారిటీ ఇచ్చిన ఈసీ దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక 2లో



## తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

## రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

- సీఎస్‌తో ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశం
- అక్టోబర్ జీతంతో మొదటి డీఏ చెల్లింపు
- ఉగాది సందర్భంగా రెండో డీఏ విడుదల
- చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలు
- పీఆర్సీపై ఇంకా నిర్ణయం ప్రకటించని ప్రభుత్వం

2

## తెలంగాణలో ఖమ్మం వరంగల్ నల్గొండ, మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఒక్కో నియోజకవర్గానికి మూడు పేర్లతో ప్రతిపాదనలు పంపాలని పీసీసీకి అధిష్ఠానం సూచించింది. ఆ దిశగా చర్యలు చేపట్టారు. తెలంగా ణ లో మార్చిలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ మద్దతు ఇచ్చే అభ్యర్థులపై కాంగ్రెస్ కసరత్తు తుది దశకు చేరింది. ఒక్కో నియో జకవర్గానికి మూడు పేర్లతో ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర నాయకత్వానికి ఏఐసీసీ సూచిం చింది. ఖమ్మం-వరంగల్ 2లో




# కాంగ్రెస్ వచ్చింది కరెంట్ పోయింది

**● జెన్‌కోలో బొగ్గు నిల్వలు లేవు ● నీరు లేక జల విద్యుత్ ప్లాంట్లు బంద్ ● పవర్ స్టేషన్ల పరిశీలనకు వెళ్లనున్న బీఆర్ఎస్ బృందాలు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి :కాంగ్రెస్ ఉంటే కరెంట్ ఉండదని గతంలో చెప్పామని, అదే జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. విద్యుత్ సమస్యల పరిశీలన కోసం రేపటి నుంచి బీఆర్ఎస్ బృందాలు పవర్ ప్లాంట్ల పరిశీలనకు వెళ్లనున్నాయి. బీఆర్?ఎస్ హయాంలో విద్యుత్ వ్యవస్థ చాలా అద్భుతంగా నడిచిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఉంటే కరెంట్ ఉండదని గతంలో చెప్పామని, అదే జరుగుతోందని, కాంగ్రెస్ వచ్చిందని కరెంట్ పోయిందని విమర్శించారు. మిగతా2లో



# అక్రమ రైస్ మిల్లర్లపై ప్రభుత్వం ఉక్కుపాదం.!

**గోదాముల కొరత వేధిస్తున్నా తగ్గని చర్యలు**

ఒకవైపు రాష్ట్రంలో కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ చేయడానికి 'గోదాముల కొరత ప్రభుత్వాని వేధిస్తోందా?' అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నప్పటికీ, నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్ల విషయంలో ప్రభుత్వం ఎక్కడా ఉపేక్షించేది లేదని స్పష్టం చేస్తోంది. ధాన్యం నిల్వలకు తగినంత స్థలం లేకపోవడంతో గిడ్డంగుల కొరత తీవ్రమవుతున్నా, రైతులకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తూనే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటోంది.

**రైతు ప్రయోజనాలే పరమావధి**

రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఎటువంటి గోల్‌మాల్ జరగకుండా అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమాలకు పాల్పడే మిల్లులను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడంతో పాటు, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సైతం వెనుకాడటం లేదు. ధాన్యం సేకరణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, రైతులకు చెల్లింపులు వేగంగా పూర్తి కావాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పేదల ఇంట ఆనందాల వెలుగులు

తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో కొండంత ఆశను, నమ్మకాన్ని నింపుతున్నాయి. ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ హామీని నెరవేరుస్తూ, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న తీరుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది.

**కరెంటు బిల్లు కట్టని సంతోషం: గృహజ్యోతితో నెలకు 200 యూనిట్లు ఉచితం!**

పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన 'గృహజ్యోతి' పథకం ప్రతీ ఇంట వెలుగులు నింపుతోంది. ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడంతో, జీరో బిల్లులు చూసి సామాన్యుల ముఖాల్లో చెప్పలేని సంతోషం వెల్లివిరుస్తోంది. నెలనెలా కరెంటు బిల్లు ఎంత వస్తుందో అని భయపడే పరిస్థితి నుంచి, "కరెంటు బిల్లు కట్టాల్సిన అవసరం లేదనే" ధీమాను ప్రభుత్వం కల్పించింది.

**ఆడబిడ్డలకు కొండంత అండ: ఉచిత బస్సు ప్రయాణం & రూ. 500 గ్యాస్!**

మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించి, వారి ప్రయాణ భారాన్ని పూర్తిగా తుడిచిపేశారు. దీనికి తోడు కేవలం రూ. 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తూ గృహిణుల బడ్జెట్‌కు ఆసరాగా నిలిచారు. ప్రతీ గడపలోనూ ఇందిరమ్మ రాజ్యం తెచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

**రైతన్నకు కొండంత భరోసా: రుణమాఫీ.. బోనస్ సాయం!**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఏకకాలంలో రైతు రుణమాఫీ ప్రక్రియను చేపట్టి అన్నదాతలను అప్పుల ఊబి నుంచి గట్టెక్కించారు. రైతు భరోసాతో పాటు వరి పంటకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అందిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగానికి పూర్వవైభవం తీసుకొచ్చింది.

**ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల సాకారం!**

ఇళ్లు లేని నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చే లక్ష్యంతో 'ఇందిరమ్మ ఇండ్లు' పథకాన్ని వేగవంతం చేశారు.ఈ విధంగా సమాజంలోని ప్రతీ వర్గానికి, ప్రతీ కుటుంబానికి నేరుగా లబ్ధి చేకూరుస్తూ.. పాలనలో సరికొత్త చరిత్ర సృష్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై తెలంగాణ ప్రజానీకం పూర్ణ విశ్వాసాన్ని, హృదయపూర్వక ప్రశంసలను కురిపిస్తోంది.

# సర్'పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే- ఎలాంటి అనుమానాలొద్దు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఎస్ఐఆర్ నిర్ణయాలపై ఇద్దరు ఈసీ సభ్యులు 14 సార్లు అభ్యంతరాలు తెలిపారన్న మీడియా కథనం- ఈసీ తీరుపై కాంగ్రెస్, సీపీఎం విమర్శలు- రాజకీయ పార్టీల విమర్శలపై క్లారిటీ ఇచ్చిన ఈసీ దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్?ఐఆర్?)లో పలు రాష్ట్రాల్లో ఓటర్ల పేర్ల తొలగింపుపై ఎన్నికల కమిషనర్లు సుఖ్ బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన మీడియా కథనంపై ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. కమిషన్ జారీచేసే అన్ని అధికారిక ఆదేశాలు, నిర్ణయాలు, పరిపాలనాపరమైన సూచనలకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని వెల్లడించింది. సర్ ప్రక్రియపై నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నవే అని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకుతావులేదని ఈసీ తెలిపింది. ఇవన్నీ ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం నిర్దేశించిన చట్టబద్ధమైన విధానాల ప్రకారమే జరుగుతాయని తెలిపింది. అయితే, ఏ సంస్థలోనైనా నిర్ణయాలు తీసుకునే ముందు జరిగే చర్చల్లో భిన్నాభిప్రాయాలు సాధారణమేనని పేర్కొంది. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తన రాజ్యాంగవిధులను పూర్తి చిత్తశుద్ధితో నిర్వర్తించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఈసీ పునరుద్ఘాటించింది. ముసాయిదా దశలో కమిషన్ సభ్యులు అడిగే ప్రశ్నలు లేదా ఇచ్చే సూచనలు, ఓటర్ల హక్కులను కాపాడేందుకు చేసే పరిపాలనా ప్రక్రియలో భాగమేనని వివరించింది. ఎన్నికల వ్యవస్థను మెరుగుపరచటానికి కేవలం ముగ్గురు కమిషనర్లు మాత్రమే కాకుండా కమిషన్‌లో ప్రతి అధికారి సూచనలు ఇవ్వటానికి పూర్తి అధికారం కలిగి ఉన్నారని ఈసీ స్పష్టం చేసింది.

**అసలేం జరిగింది?**

ఎస్?ఐఆర్? ప్రక్రియ దేశవ్యాప్త అమలు ముగ్గురు కమిషనర్ల పర్యవేక్షణలో జరుగుతోంది. అయితే, ఈ? ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లలో ఇద్దరైన సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి, పదేపదే ప్రశ్నలు లేవనెత్తారని ఓ వార్తా పత్రిక ఇటీవల వెల్లడించింది. తమకు తెలియకుండానే తీసుకున్న నిర్ణయాలు, జారీ చేసిన ఆదేశాలపై సుఖ్?బీర్? సింగ్?, వివేక్? జోషి గత 10 నెలల్లో కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆ వార్తా పత్రిక నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. సర్ ప్రక్రియలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తాయి. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠను, విశ్వసనీయతను ఆయన పూర్తిగా దిగజార్చారని ఆరోపించాయి. తక్షణమే ఆయన్ను సీఈసీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశాయి. ఈసీని ఏదో అదృశ్యశక్తి నడిపిస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. మెజారిటీ సభ్యుల ఆమోదం లేకుండా తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకపక్షంగా భావించాల్సి ఉంటుందని పేర్కొంది. ఓటుచోరీ ద్వారా బీజేపీ, ఆర్?ఎస్?ఎస్?, ఈసీ దేశద్రోహానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ బుధవారం ఆరోపించారు. ఓట్ల చోరీ అనేది రాజ్యాంగంపై ప్రత్యక్ష దాడి అని దయ్యబట్టారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఈసీ అధికారులను గతంలో హెచ్చరిస్తూ తాను చేసిన వ్యాఖ్యలను ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

**కోట్లాది మంది పేర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చారు!**

మరోవైపు, పైస్థాయి నుంచి వచ్చిన ఆదేశాలతో కోట్లాది మంది పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించి, బోగస్ ఓట్లను చేర్చారని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. సర్ ప్రక్రియను రద్దు చేసి సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలని ఆప్ జాతీయ సమన్వయకర్త కేజ్రీవాల్ అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో ఈసీ ఏకఛ్ఛత్రాధిపత్యంగా మారిందని సీపీఎం దుయ్యబట్టింది. వెంటనే పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి సీఈసీ అభిశంసన ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ జైలుకు వెళ్లటం ఖాయమని శివసేన- యూబీటీ ఎంపీ సంజయ్ రౌత్ జోస్యం చెప్పారు. ఆయనను వెనుక ఉండి నడిపిస్తున్న పెద్దలు దేశం విడిచి పారిపోవడం ఖాయమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సీఈసీని అభిశంసించాల్సిన సమయం ఆసన్నమైందని టీఎంసీ రాజ్యసభాపక్ష నేత డెరిక్ ఒబ్రెయిన్ అన్నారు.

# తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది

ఒక్కో నియోజకవర్గానికి మూడు పేర్లతో ప్రతిపాదనలు పంపాలని పీసీసీకి అధిష్ఠానం సూచించింది. ఆ దిశగా చర్యలు చేపట్టారు.

తెలంగాణలో మార్చిలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ మద్దతు ఇచ్చే అభ్యర్థులపై కాంగ్రెస్ కసరత్తు తుది దశకు చేరింది. ఒక్కో నియోజకవర్గానికి మూడు పేర్లతో ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర నాయకత్వానికి ఏఐసీసీ సూచించింది. ఖమ్మం-వరంగల్-నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలకు అభ్యర్థుల వడపోత బాధ్యతను అప్పగించింది. ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపుతున్న ఆశావహుల నుంచి ఇన్?ఛార్జి మంత్రులు దరఖాస్తులు స్వీకరించారు. మూడేసి పేర్లను ఎంపిక చేసి నేడో, రేపో తెలంగాణ పీసీసీకి ఇస్తారని తెలుస్తోంది. వాటిపై సీఎం రేవంత్‌రెడ్డితో కూడా చర్చించిన తరవాత, పీసీసీ నుంచి ఆ పేర్లు నేరుగా ఏఐసీసీకి వెళ్లనున్నాయి. అక్కడ అభ్యర్థిని ఎంపిక చేసి ప్రకటిస్తారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. బరిలో నిలిచే ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల బలాబలాలను కూడా చూసుకుని కాంగ్రెస్ తరఫున ఎవరిని నిలబెట్టాలనేది నిర్ణయిస్తామని పీసీసీ వర్గాలు స్పష్టం చేశాయి. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయనకు దీటుగా కాంగ్రెస్?లో ఉండే అభ్యర్థిని పెట్టాలని అధినాయకత్వం పరిశీలిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ నుంచి పార్టీ నేతలు సామ రాంమోహన్‌రెడ్డి, గౌరీ సతీష్, హర్షవర్ధన్, వేణుగోపాల్ రెడ్డి, భీం భరత్ తదితరులు తమకు అవకాశమివ్వాలని రాష్ట్ర కాంగ్రెస్?కు విన్నవించారు.

**పలువురు నేతల పోటీ**

ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి పీసీసీ అధికార ప్రతినిధి లోకేశ్ యాదవ్, పున్నా కైలాష్ నేత, చనగాని దయాకర్, గుత్తా అమిత్‌రెడ్డి, ఒక మంత్రి సోదరుడు పార్టీ అభ్యర్థిత్వానికి ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. రెండూ ఓసీ సామాజిక వర్గానికే ఇవ్వాలా లేక ఒకటి ఓసీ, మరొకటి బీసీలకు ఇవ్వాలా అనే చర్చ పార్టీలో విస్తృతంగా సాగుతోంది. వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో తిరిగి పట్టభద్రులను ఓటర్లుగా చేర్పించడానికి బాగా కష్టపడాల్సి ఉంటుందని, ఈ స్థాయి ఉన్నవారిని గుర్తించి అభ్యర్థిగా ఎంపిక చేస్తామని పార్టీ వర్గాలు తెలిపాయి.

**క్షేత్రస్థాయిలో ఉన్న ఆర్థిక, అంగబలం**

రెండు చోట్లా గెలుపే ప్రధానమైనందున ఫలానా సామాజిక వర్గానికే ఇవ్వాలనే ప్రాతిపదిక ఏమీ లేదని పార్టీ నేతలు కొంతమంది తెలిపారు. రెండు నియోజకవర్గాల్లో టికెట్ ఆశిస్తున్నవారిలో క్షేత్రస్థాయిలో ఎవరికి ఎంత బలం ఉందనేది కూడా పీసీసీ సర్వే చేయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రధానంగా గ్రాడ్యుయేట్? ఓటర్లతో వారికి ఉన్న సంబంధాలు, క్షేత్రస్థాయిలో ఉన్న ఆర్థిక, అంగబలం వంటి వాటిని కూడా ముఖ్యంగా పరిశీలిస్తోంది. ఒక్కో ఎమ్మెల్సీ నియోజకవర్గం దాదాపు 35 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఐదేసి పార్లమెంట్ స్థానాల్లో విస్తరించి ఉంది. ఎమ్మెల్యేలు, ఎంపీల సహకారం, మద్దతు కూడా ఉన్నవారినే ఎంపిక చేస్తామని తెలంగాణ కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ ఎన్నికలకు ఈ నెల 28 నుంచి ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని ఎన్నికల కమిషన్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈలోగా అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**ఎన్నికల సంఘం సీఈవో**

రాష్ట్రంలో రెండు పట్టభద్రుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరుగా నమోదు చేసుకోవడానికి నవంబరు 6 తుది గడువు పెట్టడం పూర్తిగా అశాస్త్రీయంగా ఉందని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్‌రెడ్డిని మంగళవారం ఆ పార్టీ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం ఆ వివరాలను ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా తుది ఓటర్ల జాబితా ప్రచురణ నవంబరు 20న ఉందని అన్నారు. తుది ఓటర్ల జాబితా రాకముందే పోలింగ్ స్టేషన్, పార్ట్ నంబరు, ఎపిక్ వివరాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ వివరాలు లేకుండా పట్టభద్రుల ఓట్లకు సంబంధించిన ఫారం-18ను ఎలా సమర్పించాలని ఎమ్మెల్సీ శ్రవణ్ ప్రశ్నించారు.

## తెలంగాణకు కర్ణాటక సీఎం గుడ్ న్యూస్...

తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. విడతల వారీగా 3 టీఎంసీల నీటిని ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. ఈ నిర్ణయంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు భారీ ఊరట లభించినట్లయింది. ఈ మేరకు బుధవారం తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి నేతృత్వంలోని ప్రజాప్రతినిధుల బృందం బెంగళూరులో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశమైంది. జూరాల ప్రాజెక్టు కింద నీటి అవసరాలను, వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను వారు ఆయనకు వివరించారు. తెలంగాణ మంత్రుల విజ్ఞప్తిని పరిశీలించిన డీకే శివకుమార్, అధికారులతో చర్చించిన అనంతరం జూరాలకు నీటిని విడుదల చేసేందుకు అంగీకరించారు. దీంతో జూరాల ఆయకట్టు కింద ఎండిపోతున్న పంటలకు జీవం పోసినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి కర్ణాటక సానుకూలంగా స్పందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు తీపి కబురు చెప్పింది. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు. ఉద్యోగుల డిమాండ్లపై చర్చించిన అనంతరం రెండు డీఏలకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ప్రభుత్వం ఆమోదించిన రెండు డీఏల్లో మొదటిదాన్ని అక్టోబర్ నెల జీతంతో కలిపి ఉద్యోగులకు చెల్లించనుంది. దీంతో చాలాకాలంగా డీఏ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఊరట లభించనుంది. రెండో డీఏను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో రెండు విడతల్లో ఉద్యోగులకు డీఏ ప్రయోజనం అందనుంది. అయితే డీఏలపై నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. ఉద్యోగులు కోరుతున్న పీఆర్సీపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఉద్యోగ సంఘాలు పీఆర్సీ అమలు కోసం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం డీఏలకే పరిమితం కావడం చర్చనీయాంశంగా మారింది. పీఆర్సీపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఉద్యోగుల్లో ఆసక్తి నెలకొంది.

## చక్కెర చేదు.. ఉల్లి ఘాటు..

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల మంట సామాన్యుడిని కోలుకోలేని దెబ్బతీస్తోంది. రోజురోజుకూ పెరుగుతున్న ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాల బతుకుచిత్రం అతలాకుతలమవుతోంది. రోజూ వాడే ప్రాథమిక సరుకుల ధరలు సైతం ఆకాశాన్నంటడంతో వంటింట్లో పడ్జెట్ తలకిందులై వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఆకాశాన్నంటుతున్న ధరలు**

ప్రస్తుతం మార్కెట్‌లో ప్రధానంగా చక్కెర, ఉల్లిపాయల ధరలు మంట పుట్టిస్తున్నాయి. 'చక్కెర చేదు'గా మారగా, 'ఉల్లి ఘాటు' సామాన్యుడి కంట నీరు తెప్పిస్తోంది. వీటితో పాటు నిత్యం వినియోగించే కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు వంటి పప్పుధాన్యాలు, వంటనూనెలు, ఇతర సరుకుల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. సగటు కుటుంబానికి నెలకు అయ్యే కిరాణా వ్యయం రెట్టింపు కావడంతో ఆదాయం చాలక జనం అవస్థలు పడుతున్నారు.

**హోల్‌సేల్, రిటైల్ వ్యత్యాసం.. కృత్రిమ కొరత?**

ఓ వైపు మార్కెట్‌లో సరుకుల కొరత సాకుగా చూపిస్తూ వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి విక్రయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. హోల్‌సేల్ మార్కెట్లలో లభించే ధరలకు, స్థానిక రిటైల్ దుకాణాల్లో విక్రయించే ధరలకు పొంతన ఉండటం లేదని, వ్యాపారుల సిండికేట్ వల్ల నిత్యావసరాలు లభించడమే గగనంగా మారుతోందని వాపోతున్నారు.

**ప్రభుత్వ జోక్యం అత్యవసరం**

ధరల నియంత్రణపై అధికారులు దృష్టి సారించాలని, బ్లాక్ మార్కెటింగ్ మరియు అక్రమ నిల్వలపై దాడులు నిర్వహించాలని ప్రజాసంఘాలు, వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. రేషన్ షాపుల ద్వారా లేదా ప్రత్యేక కౌంటర్ల ద్వారా నిత్యావసర వస్తువులను సబ్సిడీ ధరలకు అందుబాటులోకి తీసుకువచ్చి, పెరిగిన ధరల నుండి తక్షణ ఉపశమనం కలిగించాలని కోరుతున్న ప్రజలు

## కాంగ్రెస్ వచ్చింది కరెంట్ పోయింది కేటీఆర్

బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ వ్యవస్థ చాలా అద్భుతంగా నడిచిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఉంటే కరెంట్ ఉండదని గతంలో చెప్పామని, అదే జరుగుతోందని, కాంగ్రెస్ వచ్చిందని కరెంట్ పోయిందని విమర్శించారు.

**జెన్‌కోలో బొగ్గు నిల్వలు లేవు**

కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ ఇబ్బందులు ఉన్నాయని అన్ని పత్రికలు కథనాలు రాశాయని కేటీఆర్ తెలిపారు. ఏ సబ్‌స్టేషన్‌లో చూసినా 6 గంటలకు మించి కరెంట్ ఉండట్లేదని ఆరోపించారు. 20 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్లు ఏర్పాటు చేశామని, కరెంట్ ఇవ్వట్లేదని అడిగితే ఎల్‌నినో అంటున్నారని పేర్కొన్నారు. ఎల్‌నినో వల్ల రాలేదని, ఎల్‌కాంగ్ వల్లే కరెంట్ కోతలని ఎద్దేవా చేశారు. జెన్‌కోకు నాసిరకం బొగ్గు అని మంత్రి వివేక్‌కు చెందిన పత్రికలో రాశారని తెలిపారు. జెన్‌కోలో బొగ్గు నిల్వలు లేవని, సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆరోపించారు.కేసీఆర్ పదేళ్లు కష్టపడి విద్యుత్ వ్యవస్థను అభివృద్ధి చేశారు. మీరు హామీ ఇచ్చినట్లు రాష్ట్రంలోని రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాల్సిందే. విద్యుత్ వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేసింది. నిజాలు తేల్చడానికి సీనియర్ నేతల ఆధ్వర్యంలో ఆరు బృందాలు ఏర్పాటు చేశాం. రేపు పవర్ ప్లాంట్ల పరిశీలనకు వెళ్తాం. రేపు 6 చోట్ల పవర్ ప్లాంట్ల సందర్శనకు బీఆర్ఎస్ బృందాలు వెళ్తాయి. వైటీపీఎస్, కేటీపీఎస్, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను పరిశీలిస్తాం" – కేటీఆర్, బీఆర్ఎస్? వర్కింగ్ ప్రెసిడెంట్ నీరు లేక జల విద్యుత్ ప్లాంట్లు బంద్

బొగ్గు ఉన్నది నిజమైతే చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బొగ్గు ఉంటే ఎందుకు థర్మల్ విద్యుత్ స్టేషన్లు మూసేస్తున్నారని ప్రశ్నించారు. నీరు లేక జల విద్యుత్ ప్లాంట్లు బంద్ అయ్యాయని, జెన్‌కోలకు నాసిరకం బొగ్గు ఇస్తున్నారని, రూ.2,900 కోట్ల నష్టం రాష్ట్రానికి వచ్చిందని ఆరోపించారు. రూ.52 వేల కోట్లు ప్రభుత్వం నుంచి మాకు రావాల్సి ఉందని సింగరేణి అధికారి ఒకరు చెప్పారని, డబ్బులు ఇవ్వనివారికి మూడో రకం బొగ్గు ఇస్తున్నామని అధికారి చెప్పారని వెల్లడించారు.

**పవర్ స్టేషన్ల పరిశీలనకు వెళ్లనున్న బీఆర్ఎస్ బృందాలు**

రేపు ఆరు బృందాలుగా బీఆర్ఎస్ నేతలు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల పర్యటనకు వెళ్లనున్నారు. యాదాద్రి, కొత్తగూడెం, మణుగూరు, భూపాలపల్లి, జైపూర్ పవర్ స్టేషన్లకు వెళ్లనున్నారు. రేపు సింగరేణి ప్రధాన కార్యాలయానికి కూడా వెళ్లనున్నారు

# 'సోషల్ వాలా' వెబ్‌సైట్ ఆవిష్కరణ




-సాంఘిక శాస్త్ర విద్యార్థులకు ఉపయోగపడేలా రూపకల్పన
-వెబ్ సైట్ రూపొందించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సుద్దాల రంజిత్ కుమార్
-వినూత్న కార్యక్రమాలతో సిద్దిపేట సోషల్ ఫోరం ఆదర్శంగా నిలుస్తోంది
-సిద్ధిపేట జిల్లా డీఈఓ రమేశ్



**నంగునూరు, సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక):** విద్యార్థుల్లో సాంఘిక శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించి బోధన, అభ్యసన ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు సిద్ధిపేట జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర విద్యార్థుల కోసం సిద్ధిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన సుద్దాల రంజిత్ కుమార్ రూపొందించిన 'సోషల్ వాలా' వెబ్‌సైట్‌ను జిల్లా విద్యాధికారి (డీఈఓ) శ్రీ సిహెచ్.రమేశ్ బుధవారం ఆవిష్కరించారు. సుద్దాల రంజిత్ కుమార్ ప్రస్తుతం సిద్ధిపేట జిల్లాలో ధూళిమిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. సిద్ధిపేట జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం జిల్లా అధ్యక్షుడు మామిడి పూర్ణచంద్రరావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ధూళిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుద్దాల రంజిత్ కుమార్ ఈ వెబ్‌సైట్‌ను రూపొందించారు. సాంఘిక శాస్త్రాన్ని విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా, అవసరమైన విద్యా సమాచారాన్ని ఒకే డిజిటల్ వేదిక ద్వారా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో 'సోషల్ వాలా' వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు సుద్దాల రంజిత్ కుమార్ తెలిపారు. సాంఘిక శాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలను విద్యార్థులకు సులభంగా చేరువ అయ్యేలా చేయడం, పాఠ్యాంశ బోధనలో ఉపాధ్యాయులకు సహాయపడేలా డిజిటల్ వనరులను అందించడం వంటి లక్ష్యాలతో ఈ వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను విద్యారంగంతో అనుసంధానం చేయడంలో భాగంగా ఈ ప్రయత్నం చేపట్టారు. వెబ్‌సైట్ ఆవిష్కరణ సందర్భంగా సిద్దిపేట డీఈఓ సిహెచ్.రమేశ్ మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లాలోని వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయుల ఫోరమ్‌లలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం వినూత్నంగా, సృజనాత్మకంగా కార్యక్రమాలను చేపడుతోందని అభినందించారు. కొత్త ఆలోచనలతో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను రూపొందిస్తూ సాంఘిక శాస్త్ర ఫోరం ఇతర సబ్జెక్టు ఫోరమ్‌లకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సాంకేతికతను వినియోగించుకుని విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వనరులను అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మామిడి పూర్ణచంద్రరావు, 'సోషల్ వాలా' వెబ్‌సైట్ రూపకర్త సుద్దాల రంజిత్ కుమార్ లను అభినందించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా కొనసాగుతున్నాయని ఫోరం ప్రతినిధులు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సాంఘిక శాస్త్ర బోధనను మరింత ఆసక్తికరంగా, ప్రభావవంతంగా మార్చేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మామిడి పూర్ణచంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రాంగోపాల్ రెడ్డి, పలువురు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సాంఘిక శాస్త్ర విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'సోషల్ వాలా' వెబ్‌సైట్ ఆవిష్కరణ సిద్దిపేట జిల్లా విద్యారంగంలో మరో డిజిటల్ ముందడుగుగా నిలిచింది. ఉపాధ్యాయుల సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం, సమిష్టి కృషి కలిస్తే విద్యార్థులకు మరింత మెరుగైన అభ్యసన అవకాశాలను అందించ వచ్చని ఈ కార్యక్రమం చాటి చెప్పింది.

## ప్రాథమిక పాఠశాలకు ఐరన్ గేటు, గార్డెన్ గ్రిల్ బహుకరించిన ఉప సర్పంచ్ వేముల అనిల్ రావు





**డిండి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక ):** తవకలాపూర్ ప్రాథమిక పాఠశాలకు గ్రామ ఉపసర్పంచ్ వేముల అనిల్ రావు సుమారు 50 వేల విలువైన ఐరన్ గేటు గార్డెన్ గ్రిల్ తయారు చేయించి బహుకరించారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అనిల్ రావు మాట్లాడుతూప్రాథమిక పాఠశాల విద్యార్థుల భద్రత, పాఠశాల ప్రాంగణ సుందరీకరణే ధ్యేయంగా పాఠశాలకు నూతన ఐరన్ గేటు, గార్డెన్ గ్రిల్‌ను బహుకరించడం జరిగిందని పాఠశాల ఆవరణను సురక్షితంగా మార్చడంతో పాటు, చిన్నారి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి ఈ విరాళం ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగుండ్లపల్లి తహసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ ఈ ఐరన్ గేటు అమర్చడం ద్వారా పాఠశాల ఆస్తికి రక్షణ లభించడమే కాకుండా, గార్డెన్ గ్రిల్స్ ఏర్పాటు వల్ల పాఠశాల తోటలోని మొక్కలు సురక్షితంగా ఉండి ప్రాంగణం పచ్చదనంతో శోభిల్లుతుందన్నారు ఈ కార్యక్రమంలో తవకలాపూర్ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య హెడ్ మాస్టర్ రాజేందర్ రెడ్డి లతో కలిసి వీటిని ప్రారంభించారు ఇంకా పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి నూనె రాములమ్మ, పంచాయతీ సెక్రెటరీ రమేష్, వార్డ్ నెంబర్లు సంపంగి శ్రీను, గోరటి జైపాల్, వేముల లక్ష్మణరావు, బయ్య వెంకటయ్య, ప్రేమయ్య, దేవ స్వామి, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సీతారాం రెడ్డి, వెంకటేష్, పరమేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయురాలు స్రవంతికి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు

-రాష్ట్రస్థాయి ఐటీఏ-2026 అవార్డుకు ఎంపికైన నాంచారుపల్లి ఉపాధ్యాయిని



**నంగునూరు/సిద్ధిపేట, సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక):** విద్యార్థులకు వినూత్న బోధనా పద్ధతుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా సిద్ధిపేట అర్బన్ మండలం నాంచారుపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు ఎస్.స్రవంతి రాష్ట్ర స్థాయి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు (ఐటీఏ-2026)కు ఎంపికయ్యారు. జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు నూతన బోధనా విధానాలతో మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి రాష్ట్రస్థాయిలో ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఐటీఏ-2026కు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 400 మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకొన్నారు. వీరిలో 50 మందిని ఎంపిక చేసి అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీమతి ఎస్. స్రవంతికి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డును అందజేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా వినూత్న బోధనా పద్ధతులను అమలు చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించింది. మరింత బాధ్యత పెరిగింది

**- స్రవంతి, ఉపాధ్యాయిని**

అవార్డు అందుకున్న సందర్భంగా ఎస్. స్రవంతి మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగానూ, గర్వంగానూ ఉందన్నారు. ఈ అవార్డు తనలో మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభ్యసనకు ఉపయోగపడే వినూత్న బోధనా పద్ధతులను అనుసరిస్తూ, వారి విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. ఐటీఏ-2026 అవార్డుకు తనను ఎంపిక చేసి సత్కరించిన జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ప్రతినిధులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనకు మరింత ప్రోత్సాహాన్ని అందించిందని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తిలో మరింత అంకిత భావంతో పనిచేసేందుకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. అభినందనల వెల్లువ రాష్ట్రస్థాయి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డుకు ఎంపికైన శ్రీమతి ఎస్. స్రవంతిని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు అభినందించారు. గ్రామీణ ప్రాంత పాఠశాలలో పనిచేస్తూ వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థుల అభ్యసనాన్ని మెరుగు పరుస్తున్న స్రవంతికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల కోసం కొత్త ఆలోచనలు, వినూత్న బోధనా పద్ధతులతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇటువంటి అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని పలువురు పేర్కొన్నారు.

## హరిణి హత్యపై కఠిన చర్యలు తీసుకోవాలి

-నిందితులను గుర్తించి చట్ట ప్రకారం శిక్షించాలి
-బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: కూనంనేని సాంబశివరావు



**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక):** నర్సింగ్ విద్యార్థిని హరిణి హత్య కేసులో వాస్తవాలను వెలికితీసి, నిందితులను గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పోలీసులను కోరారు. హరిణి మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీలించిన కూనంనేని, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలున్న నర్సింగ్ విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలిచివేసిందన్నారు. కేసులో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, దర్యాప్తును వేగవంతం చేసి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. మహిళల భద్రతకు సంబంధించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. హరిణి కుటుంబానికి సీపీఐ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఈ ఘటనను ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని కూనంనేని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఉప సర్పంచ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్‌కు ఘన సన్మానం

-రూ.1,100 నగదు అందజేత



**కామారెడ్డి ,సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంపెద్ద కొడప్ గల్ మండల స్థాయిలో నిర్వహించిన హిందీ వ్యాస రచన పోటీలో మండల టాపర్‌గా నిలిచిన కాటేపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని తబుసుంను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ బుధవారం ఘనంగా సన్మానించారు. కాటేపల్లి జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన కార్యక్రమంలో తబుసుంకు రూ.1,100 నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. అలాగే విద్యార్థిని ప్రతిభకు ప్రోత్సాహం అందించిన పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు సునీతను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లప్ప పటేల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు తనవంతుగా నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో పాఠశాల టాపర్‌గా నిలిచిన సాబ్లే నందిని మధుసింగ్కు రూ.11 వేల నగదు ప్రోత్సాహక బహుమతి అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ విద్యా సంవత్సరంలో కాటేపల్లి పాఠశాల విద్యార్థి పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిస్తే రూ.21 వేల, పాఠశాల టాపర్‌గా నిలిస్తే రూ.11 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తానని ప్రకటించారు. అలాగే నవోదయ సీటు సాధించిన విద్యార్థికి రూ.1,500 నగదు ప్రోత్సాహకం అందజేస్తానని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు వివిధ పోటీ పరీక్షలు, పోటీల్లో ప్రతిభ కనబరిచి కాటేపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మల్లప్ప పటేల్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదవ్, శంకర్, లలిత, సుజాత, భక్షి రామ్, మంజుల, అశోక్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండలో విజయవంతమైన ఆయుర్వేదిక ఉచిత వైద్య శిబిరం



**కామారెడ్డి, సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో బుధ వారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో 157 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేసి ఆహారపు అలవాట్లు, జీవన శైలి గురించి అందరికీ వివరించడం జరిగిందని ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డా. రాగసుధ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వైద్య శిబిరం నందు వైద్యాధికారి డా. రాగసుధ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ గౌడ్, యోగా ఇన్స్ట్రక్టర్లు సంధ్య ,కృష్ణాహరి తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు ధరలో లడ్డూ వేలం

-దక్కించుకున్న ఎస్సీ సెల్ అధ్యక్షులు



**పాలకుర్తి,సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక):** పాలకుర్తి మండల కేంద్రంలోని దర్దేపల్లి రోడ్డుకు గల శ్రీ సోమేశ్వర విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అతి పవిత్రమైన నవరాత్రులు వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య పూజలు అందుకున్న టువంటి స్వామివారి చేతిలోని లడ్డు భారీ మొత్తంలో పాలకుర్తి మండ ల రికార్డు స్థాయిలో 25116 పాట పాడి కైవసం చేసుకున్న పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్ శిరీష దంపతులు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. గణనాధుని లడ్డూ లభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## చింతకుంట చెరువులో గణనాథుడి నిమజ్జనంలో పాల్గొన్న చైర్‌పర్సన్, కౌన్సిలర్లు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 23

వినాయక నవరాత్రుల సందర్భంగా జగిత్యాల పట్టణంలోని చింతకు ంట చెరువులో నిర్వహించిన గణనాథుల నిమజ్జన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడిని భక్తిశ్రద్ధలతో చింతకుంట చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను చైర్‌పర్సన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్, అరవ లక్ష్మి, పంబాల సుజాత, తోపారపు లావణ్య రాజనీకాంత్, పులి రాము, జుంబర్తి గంగాలక్ష్మి రాజ్‌కుమార్, చీటీ లక్ష్మీనారాయణ, కూతురు రాజేష్,అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## గణ నాథుడికి ప్రత్యేక పూజలు చేసిన వీరారెడ్డి నరేందర్‌రెడ్డి



జీడిమెట్ల: జీడిమెట్ల 132 (286) డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ హరిహర కళాక్షేత్రం అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన వినాయకుడి ప్రత్యేక పూజల్లో వీరారెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఆలయానికి చేరుకున్న ఆయన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, వినాయకుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కార్యదర్శి రాములుగౌడ్, ఉపాధ్యక్షుడు సుధాకర్, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23:

నవరాత్రుల పాటు భక్తుల పూజలందుకున్న గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట బౌద్రాయి వద్ద హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సరుగారి ధర్మారెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, బౌరంపేట వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాయిపేట అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట సెక్టార్ పరిధిలోని దేశాయిపేట అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం లో భాగంగా బుధవారం రోజున ఆహారంలో వివిధరకాల వంటకాలు, ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను గురించి తల్లులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు .అన్ని రకాల పోషకాలు కల్గిన ఆహారం తీసుకోవడం ద్వారా కలిగే లాభాలను వివరిస్తూ 6నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన,3 సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం,గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు చేయడం ప్రతిజ్ఞ లాంటి



కార్యక్రమాలు నిర్వహించారు ఈకార్యక్రమంలో సర్పంచ్ పద్మదేవేందర్ రావు ఉపసర్పంచ్ శ్రీమాన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప వార్డు మెంబెర్స్ విజయ,లావణ్య పంచాయతీ కార్యదర్శి ఏఎన్ఎం



కల్పలత అంగన్వాడి టీచర్ శంకరమ్మ వివో అధ్యక్షురాలు, స్వప్న తల్లులు, గర్భవతులు , కిషోరబాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# బై బై గణపయ్య.. వెళ్లి రావయ్య

-గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

తానూర్:23సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంతో పాటు ఎల్వి గ్రామంలో గణనాథుడి నిమజ్జన శోభయాత్రను నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి రంగురంగుల కాగితాలు పూలు విద్యుత్ దీపాలు అలంకరించిన వాహనాల్లో విగ్రహాల శోభయాత్రను ప్రారంభించారు పురవీధుల గుండా శోభయాత్ర కొనసాగింది. డప్పు చప్పుళ్ళు, భజనలు, డీజే ల మధ్య, కోలాటాలు డ్యాన్సులు, నృత్యాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో శోభయాత్రను నిర్వహించారు. ఆయా మండపాల దగ్గర అన్నదాన కార్యక్ర



మాలు నిర్వహించారు. అనంతరం సమీపం లోని చెరువులో నిమజ్జనం చేశారు. సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి వద్ద మహారాష్ట్రలోని జారి కోట్,వడ్ గాం భజన మండలి



బృందం మరాఠీ సంప్రదాయంలోభజనలు చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు

# నిబంధనల మేరకే ఓటరు సవరణ

-ఆర్డీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

-ఆర్డీవో రమాదేవి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 23

మెదక్ ఆర్డీఓ రమాదేవి అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ, బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ ఎన్నికల ప్రధానాధికారి తెలంగాణ వారు 21.09.2026న నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జారీ చేసిన సూచనలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ముఖ్యంగా, కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 ద్వారా



దరఖాస్తు చేసుకునే సందర్భంలో డిక్లరేషన్ ఫారం సమర్పించడం తప్పనిసరి అని తెలిపారు. అలాగే ఫారం-6, ఫారం-7 మరియు ఫారం-8లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల ప్రాసెసింగ్, పరిశీలన మరియు డిస్పోజల్ స్థితిగతులపై సమావేశంలో చర్చించారు. పెండింగ్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సకాలంలో పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమీక్షించారు. అదేవిధంగా, ా×=లో భాగంగా 34-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మ్యాపింగ్ కాని ఓటర్లు మరియు అనామలీస్‌కు సంబంధించి జారీ చేసిన నోటీసులపై నిర్వహించిన హియరింగ్స్, వాటి డిస్పోజల్ మరియు ప్రస్తుత స్థితిగతులపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీఓ రమాదేవి కోరారు.

# భక్తి పరవశంలో గణనాథుడికి వీడ్కోలు

- కన్నుల పండువగ శోభాయాత్ర
- తొమ్మిది రోజుల గణపతి నవరాత్రి వేడుకలకు ఘన ముగింపు..
- భక్తి పాటలు, కీర్తనలు, కోలాటాలతో మహిళా భక్తులు

ఆత్మకూరు: సెప్టెంబర్23, ( తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహించిన గణపతి నవరాత్రి వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహిస్తూ భక్తులు ఆధ్యాత్మిక చింతనలో మునిగిపోయారు. వేడుకల ముగింపు సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళహారతులు సమర్పించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముఖ్యంగా మహిళా భక్తులు భక్తి పాటలు, కీర్తనలు ఆలపిస్తూ, కోలాట



లు, నృత్యాలతో గణనాథుడికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. మహిళల భక్తిగీతాలు, కోలాటాలతో పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు నామస్మరణలు చేస్తూ గణనాథుడిని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. భక్తుల జయజయధ్వానాల మధ్య గణనాథుడి నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరిగింది. తొమ్మిది రోజుల పాటు గణనాథుడి సన్నిధిలో పూజలు, భజనలు, కీర్తనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తుల్లో భక్తిభావాన్ని



పెంపొందించిన ఉత్సవాలు నిమజ్జనంతో ముగిశాయి. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సకల శుభాలు కలగాలని నిర్వాహకులు, భక్తులు ప్రార్థించారు.ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు, కొంపల్లి రవీందర్, మార్త రంజిత్ కుమార్, వెల్దె కపిల్, పాపాని రవీందర్, వద్దేపల్లి రాజు, కందగట్ల విజయకుమార్, కొంపల్లి సంజీవ్ కుమార్ ,కొంపల్లి మణికుమార్, రాజమౌళి, కృష్ణమూర్తి, జ్ఞానేశ్వర్, సుమంత్ తేజ, రిషికేష్ ,మహిళా భక్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా నిమజ్జనంతో వీడ్కోలు పలికారు.

# మద్యపాన నిషేదాన్ని అమలు చేయాలి : ఎమ్మార్పీఎస్

-అక్టోబర్ 2న మహిళలచే కలక్టరేట్ ముట్టడి

పాలకుర్తి సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల అత్యవసర సమావేశాన్ని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎడవెల్లి సోమచందర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఇంఛార్జి బోడ సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని మందకృష్ణ మాదిగ ఆదేశాలతో మాదిగ సమైక్య మహాజన మహిళల ఆధ్వర్యంలో అక్టోబర్ 2న కలెక్టరేట్ ముట్టడి చేపట్టబోతున్నామని తెలిపారు .మద్యపానం ఏరులై పారుతున్న తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా చితికి పోతున్న బతుకులన్నీ కింద స్థాయి వర్గాలే అని, రెక్కాడితే గాని డొక్కాడని జీవితాల్లో మందు అనే మహమ్మారితో పేదల జీవితాలను బుగ్గిపాలు అవుతున్నాయని ఆ పేదల భవిష్యత్తు మారాలి అన్న పేదలు ఆర్థికంగా ఎదగాలన్న రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రోజువారి కూలీ చేసుకొని వచ్చిన కూలీలో కూడా ఎక్కువ మొత్తంలో మందు షాపుకే ఖర్చవుతున్న సందర్భంలో కుటుంబాలను నడపలేని దుస్థితిలో ఉన్నారు. కావున మద్యపాన నిషేధం వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఉండే పేద వర్గాల కుటుంబాలు



వాళ్ళ ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుందని ఈ విషయంపై చాలా సీరియస్ గా ప్రభుత్వం దృష్టి పెట్టాలని, లేని పక్షంలో ఈ ఉద్యమాలు ఇంకా ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో చైర్మన్ గా వేశాల వెంకటి నియామకం







**-చైర్మన్ నియామకంపై మండల మున్నూరు కాపు కుల బాంధవులు హర్షం**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల సింగిల్ విండో చైర్మన్ గా మున్నూరు కాపు ముద్దుబిడ్డ వేశాల వెంకటి నియామకం అయ్యారు వైస్ చైర్మన్ గా భూమక్క బలరాం డైరెక్టర్ గా మోతే రమేష్ కుంట సత్తయ్య బొల్లం బాల్ రాజు గౌడ్ దండ వేణి అఖిల ముచ్చ ఆనందం చెరుకూరి మహేష్ అజ్మీర భాస్కర్ దోసల యాదమ్మ ముత్యాల మల్లారెడ్డి గుని బుచ్చయ్య గుడికాడి బాలయ్య లు ఎన్నికయ్యారు నూతనంగా నియమింపబడ్డ చైర్మన్ వేశాల వెంకటి మాట్లాడుతూ రైతుబిడ్డగా నన్ను గుర్తించిన పెద్దలు నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి స్థానికులు మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను గతంలో పనిచేసిన వారి కంటే మెరుగుగా రైతుల కోసం పనిచేసి చూపిస్తానని తనకు మండల ప్రజలు సహకరించాలని కోరుతూ తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు

# వినాయక ఊరేగింపులో దళిత యువకుడిపై దాడి

**-కత్తితో పొడిచి, గొంతు కోసిన ఘటనపై నిందితులను వెంటనే అరెస్టు చేయాలి..**

**-బాధితుడికి మెరుగైన వైద్యం, కుటుంబానికి రక్షణ కల్పించాలి పాలడుగు నాగార్జున, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**మాడుగుల పల్లి //నల్గొండ//సెప్టెంబర్ 23:**

**(తెలంగాణ పత్రిక):-**





మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో తేదీ 22/ 09/2026 రాత్రి వినాయక నిమజ్జన/ఊరేగింపు సందర్భంగా దళిత యువకుడు పోతేపాక సాయి కుమార్‌పై దాడి జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున జిల్లా ఎస్పీని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోతేపాక సాయి కుమార్‌ను పాలడుగు నాగార్జున, గాదె నరసింహలు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బాధితుడి వాంగ్మూలం ప్రకారం తండు వరుణ్, పండు వేణు, తండు వెంకన్న, తండు లింగయ్యతో పాటు మరికొందరు వ్యక్తులు దాడి చేసి కులం పేరుతో దూషిస్తూ కత్తితో ఎడమ పక్క భాగంలో పొడిచి, గొంతు కోసినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించి, బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దళితులు, గిరిజనులపై దాడులు, కులం పేరుతో దూషణలు, బెదిరింపులు చోటుచేసుకోకుండా పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని నాగార్జున అన్నారు. కులవివక్ష, దాడులకు పాల్పడే వ్యక్తులను చట్టపరంగా కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ తక్షణమే జోక్యం చేసుకోవాలి. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించి సమగ్ర విచారణకు ఆదేశించాలని, నేరం చేసినట్లు దర్యాప్తులో తేలిన వారిని వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన పరిస్థితులు, బాధితుడి వాంగ్మూలం, సాక్ష్యాలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పూర్తిగా పరిశీలించి కేసు దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. నేరం నిర్ధారణకు అనుగుణంగా హత్యాయత్నం, ఎస్సీ/ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంలోని వర్తించే నిబంధనలతో పాటు ఇతర వర్తించే చట్టాల కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుడి కుటుంబానికి రక్షణ కల్పించాలి దాడి నేపథ్యంలో బాధితుడు సాయి కుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఎలాంటి బెదిరింపులు లేదా ఒత్తిళ్లు లేకుండా తక్షణ పోలీసు రక్షణ కల్పించాలని కోరారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం/సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కుక్కడం గ్రామంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ తక్షణమే జోక్యం చేసుకుని బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, నిందితులపై చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని కేవీపీఎస్ తరఫున పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితంగా వినాయక నిమజ్జోత్సవం

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక**






ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జోత్సవం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మట్టి గణపతిని ఏర్పాటు చేయడంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి కేవలం వివిధ రకాల ఆకులు, పువ్వులతోనే వాహనాన్ని అలంకరించారు. డప్పు చప్పుళ్ల నడుమ గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కోలాటాలు ఆడుతూ, సాంప్రదాయ బద్ధంగా మంగళ హారతులతో ఊరేగింపును ముందుండి నడిపించారు. అనంతరం సంప్రదాయ రీతిలో నిమజ్జనోత్సవం చేశారు. హనుమాన్ వాడకు చెందిన మహిళలు ఒకే రకం చీరలు కట్టుకొని, భక్తి పాటలతో వినాయకుడి ముందు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఉప సర్పంచ్, గంగాధర క్షేత్ర పురోహితులు మూగు నాగరాజు శర్మ, , వాడు నెంబర్ అంతటి శ్రీకాంత్, మారుపాక అనిల్ కుమార్, షాదుల నిరంజన్, అంజాల సతీష్, రోడ్ల సుమన్, అంతటి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం

**-ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమామహేశ్**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23:**



ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్ పిలుపునిచ్చారు. గండిమైసమ్మ చౌరస్తా నుంచి వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను తరలించే పలువురు ఆటో డ్రైవర్లు బుధవారం ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమామహేశ్ వారికి సభ్యత్వాలు అందజేసి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ వందేళ్ల క్రితమే ఆవిర్భవించిందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల్లో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘంగా ఏఐటీయూసీ కొనసాగుతోందన్నారు. ఆటో డ్రైవర్లు సంఘటితమై తమ హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల సాధన కోసం ఆటో డ్రైవర్లు ఐక్యంగా ఉద్యమించాలని, వారి పోరాటానికి సీపీఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఆటో కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా స్పందించి, వాటి పరిష్కారానికి తమ సంఘం అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్‌ఖాన్, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా నాయకుడు నర్సింహులు, సీపీఐ నాయకులు రాములు, బాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఆటో డ్రైవర్లు ఖలీల్, అఖిల్, అహ్మద్, బాబర్, రాములు, నరసింహ తదితరులతో పాటు పలువురు ఏఐటీయూసీలో చేరారు.

# ఘనంగా గణపతి నిమజ్జనం

**-నిమజ్జన వేడుకల్లో యువత సేవా స్ఫూర్తి అభినందనీయం: అడువాల జ్యోతి లక్ష్మణ్.**







**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 23**

జగిత్యాల పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథుల నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో యువత కీలక పాత్ర పోషించిందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. నిమజ్జన ఊరేగింపులో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి, ఉత్సాహంతో గణనాథుడికి వీడ్కోలు పలికారని తెలిపారు. మండపాల వద్ద ఏర్పాట్ల నుంచి నిమజ్జన ఊరేగింపు వరకు యువత సమన్వయంతో పనిచేయడం అభినందనీయమన్నారు. యువత క్రమశిక్షణతో, ఐక్యతతో వ్యవహరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం ఎంతో సంతోషకరమని జ్యోతి లక్ష్మణ్ అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సహకరించడం, రద్దీని నియంత్రించడంలో పోలీసులకు సహకరించడం వంటి కార్యక్రమాల్లో యువత చూపిన బాధ్యత ప్రశంసనీయమన్నారు. గణపతి నవరాత్రుల్లో యువత చూపించిన ఉత్సాహం, సేవా స్ఫూర్తి భవిష్యత్తులో కూడా సామాజిక సేవా కార్యక్రమాల వైపు కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. పండుగలు ప్రజలను ఐక్యం చేసే వేదికలుగా నిలవాలని, యువత తమ శక్తిని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. గణపతి నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విజయవంతంగా ముగియడం పట్ల మండపాల నిర్వాహకులు, యువజన సంఘాలు, భక్తులు, పోలీసు సిబ్బంది, అధికారులు సహకరించిన ప్రతి ఒక్కరికీ అడువాల జ్యోతి లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల కౌన్సిలర్ మూలస్తాం లావణ్య మహేష్,జగిత్యాల మాజీ కౌన్సిలర్ మూలస్తాం లలిత, మూలస్తాం రాజేందర్ మరియు మహిళలు , పిల్లలు, యూత్ పాల్గొన్నారు.

# గణేష్ మండపాల్లో మాజీ ఎమ్మెల్యే పూజలు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23:**

నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సందర్శించారు. చింతల్ సర్కిల్‌లోని 283 గిరినగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ నగర్, సూరారం డివిజన్‌లోని లక్ష్మీనగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గణేష్ మండపాల కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాలతో సత్కరించారు. అనంతరం మండపాల వద్ద భక్తులతో మాట్లాడి గణేష్ ఉత్సవాల నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు చౌద శ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, మోటే శ్రీనివాస్ యాదవ్, ఆర్వ వెంకట్, షాకీర్, శంకర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, మల్లం శీను, నవాజ్, శ్యామలతో పాటు గణేష్ మండపాల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

## ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రత, సురక్షిత తాగునీటిపై క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలి**
**-చెల్లుబాటు అయ్యే లైసెన్స్/రిజిస్ట్రేషన్ తప్పనిసరి**
**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



కామారెడ్డి, సెప్టెంబర్ 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి కలెక్టరేట్ ఛాంబర్ లో బుధవారం జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జి. విక్రమ్ నిర్వహణలో జరిగిన ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాల అమలు, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రమైన వాతావరణం, సురక్షిత తాగునీటి లభ్యతను నిర్ధారించేందుకు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, ఆహార నిల్వల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆహార భద్రత నిబంధనలు పాటించని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆహార భద్రతకు సంబంధించిన తనిఖీలను మరింత విస్తృతంగా చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ప్రసన్న, డిపిఓ మురళి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## నిఘా నీడలో కామారెడ్డి గణేష్ నిమజ్జన శోభాయాత్ర

**-జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు**




కామారెడ్డి , సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర సాఫీగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా పట్టణంలో 420 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు శోభాయాత్ర మార్గంలో 162 సీసీ కెమెరాలు, 3 డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గణేష్ నిమజ్జన బందోబస్తుపై జిల్లా ఎస్పీ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. బందోబస్తులో చేయవలసినవి, చేయకూడని వాటిపై పూర్తిగా వివరించారు. శోభాయాత్ర రూట్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, ట్రాఫిక్ జంక్షన్లు, నిమజ్జన ఘాట్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సమన్వయంతో, ఓపికతో విధులు నిర్వహిస్తూ, అవసరమైనప్పుడు వెంటనే స్పందించాలని ఆదేశించారు. శోభాయాత్రలో పాల్గొనే భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, నిర్దేశిత రూట్ మ్యాప్ ప్రకారం శోభాయాత్ర సాఫీగా కొనసాగేలా చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, ప్రధాన ట్రాఫిక్ జంక్షన్లు, నిమజ్జన ఘాట్ల వద్ద అదనపు బందోబస్తుతో పాటు అవసరమైన చోట బారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేయనున్నట్లు చెప్పారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఇందుకు గణేష్ మండపాల నిర్వాహకులు భక్తులు పోలీస్ అధికారులతో సహకరించాలని ఆయన కోరారు.

# నేడే ఎన్ ఎస్ ఎస్ డే లెక్చరర్ ఉమాశేషారావు వైద్య





కామారెడ్డి, సెప్టెంబర్ 23,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సమాజ సేవలో యువత జాతీయ సేవా పథకంనాకోసం కాదునీ కోసమే అనే గంభీ ర మైన ధ్యేయవాక్యం తో పనిచే సే జాతీయ సేవా పథకం నేటి యువతలోసామాజికబాధ్యతను,నాయ కత్వ లక్షణాలను పెంపొందించడం లో అత్యంత కీలకపాత్రపోషిస్తోంది.దేశనిర్మాణంలోవిద్యార్థులనుభాగస్వాములను చేయాలనే గొప్ప లక్ష్యంతో భారత ప్రభుత్వం 1969 సెప్టెంబర్ 24న మహా త్మా గాంధీ శత జయంతి సం దర్భంగా ఈ పథకాన్ని ప్రారం భించింది.లక్ష్యాలు మరియు ప్రముక్యత కేవలం తరగతిగది విద్యకే పరిమితం కాకుండా, స మాజంలోనిసమస్యలనుప్రత్య క్షంగా తెలు సుకోవడానికి ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులకు మంచివేదికనుఅందిస్తుంది.గ్రామీణ ప్రాంతాల సమస్యలను అర్థం చేసుకోవడం, ప్రజలలో చైతన్యంనింపడం.సేవాకార్యక్ర మాల్లోపాల్గొనడంద్వారావిద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బృందభావనపెరుగుతాయి. స్వచ్ఛభారత్,మొ క్కలు నాటడం హరిత హారం, రక్తదాన శిబిరాలు వంటి కార్య క్రమాల ద్వారా పరిసరాల పరి శుభ్రత, ఆ రోగ్యంపై అవగా హన కల్పిస్తారు. అక్షరా స్యత పెంపు, ప్లాస్టిక్ నివారణ, ఉచి త వైద్య శిబిరాలు, డిజిటల్ అక్షరాస్యతపై ప్రజలకు అవగా హనకల్పిస్తారు.యువత శక్తి దేశప్రగతిఅనేమాటను ఎన్.ఎస్.ఎస్ నిజం చేస్తోంది. విద్యా ర్థి దశ నుంచే సేవ గుణాన్ని అలవర్చుకోవడం వల్ల వారు భవిష్యత్తులో ఉత్తమ పౌరులు గా మార తారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాలలోఎన్.ఎస్.ఎస్ స్వచ్ఛంద సేవకులు అందిస్తున్న సేవలు సమాజం లో ఎంతో మార్పును తీసుకు వస్తున్నాయి. ప్రతి విద్యార్థి ఇందులో భాగస్వామియై దేశా భివృద్ధికి తమ వంతు కృషి చే యాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అంగన్వాడీలో కేంద్రంలో పాము కలకలం

**-విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం**
**-పేపర్లో వార్త వచ్చినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు, సిబ్బంది -**
**-గొల్లగూడెం గ్రామస్తుల ఆగ్రహం**

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23 :





టేక్మాల్ మండలం గొల్లగూడెం అంగన్వాడీ కేంద్రంలో భద్రతా వైఫల్యం మరోసారి బయటపడింది. తలుపులు, కిటికీలు లేని శిథిలావస్థ భవనంలో చిన్నారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చదువుతున్న దుస్థితి నెలకొంది.ఈ అంగన్వాడీ కేంద్ర దుస్థితిపై జులై 27న పత్రికల్లో వార్త వచ్చినా అధికారులు, సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా ఈరోజు ఉదయం పిల్లలను అంగన్వాడీకి తీసుకువచ్చిన తల్లిదండ్రులు కేంద్రంలోకి వెళ్లేసరికి లోపలి నుండి ఒక పెద్ద విషసర్పం బయటకు రావడం చూసి ఒక్కసారిగా భయంతో వణికిపోయారు. అప్రమత్తమైన తల్లిదండ్రులు వెంటనే ఆ పామును చంపేశారు. ఒకవేళ తల్లిదండ్రులు అక్కడ లేకపోయి ఉంటే పసిపిల్లల పరిస్థితి ఏమయ్యేదో తలచుకుంటేనే భయం వేస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కిటికీలకు తలుపులు లేకపోవడంతో తరచూ పాములు, తేళ్లు, ఇతర విషపురుగులు లోపలికి వస్తున్నాయని, పిల్లల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నా సిబ్బంది మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందిస్తారా అంటూ మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రానికి తలుపులు, కిటికీలు బిగించి మరమ్మతులు చేపట్టి చిన్నారులకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

కామారెడ్డి ,సెప్టెంబర్ 23 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బ్రాంచ్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణకు సంబంధించిన తేదీలు, సమయాలు మరియు నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

**నామినేషన్ ఫారాల పంపిణీ:**

24-09-2026 ఉదయం 9:00 గంటల నుంచి కలెక్టరేట్‌లోని రూమ్ నంబర్ 111లో నామినేషన్ ఫారాలు అందుబాటులో ఉంటాయి. సవరించిన నామినేషన్ ఫారాలను సంబంధిత తహశీల్దార్ లేదా కార్యాలయాల నుంచి కూడా పొందవచ్చు.

**నామినేషన్ల స్వీకరణ:**

పూర్తి చేసిన నామినేషన్ పత్రాలను కలెక్టరేట్ మొదటి అంతస్తులోని రూమ్ నంబర్ 111లో ఎన్నికల అధికారికి సమర్పించాలి. నామినేషన్ల స్వీకరణ 24-09-2026న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు మాత్రమే జరుగుతుంది. మధ్యాహ్నం 1:00 గంటల తర్వాత ఎలాంటి నామినేషన్లు స్వీకరించబడవు. ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థి పేరు తప్పనిసరిగా రెడ్ క్రాస్ ఓటర్ల జాబితాలో నమోదై ఉండాలి. నామినేషన్ ఫారంలో అభ్యర్థి పేరును ఓటర్ల జాబితాలో ఉన్న విధంగానే నమోదు చేయాలి. ఈ ఎన్నికల్లో ఎలాంటి గుర్తులు లేదా సింబల్స్ ఆధారంగా ఎన్నికలు నిర్వహించబడవు. ప్రతి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసే సమయంలో రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాలి. అలాగే రూ.10,000/- నామినేషన్ రుసుమును నగదు రూపంలో చెల్లించాలి. నామినేషన్ పత్రంతో పాటు అభ్యర్థికి ఒక ప్రతిపాదకుడు , ఒక మద్దతుదారుడు ఉండటం తప్పనిసరి. అభ్యర్థి, ప్రతిపాదకుడు మరియు మద్దతుదారుల ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను నామినేషన్ పత్రాలతో పాటు సమర్పించాలి.

**నామినేషన్ల పరిశీలన:**

25-09-2026న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించబడుతుంది.

**నామినేషన్ల ఉపసంహరణ:**

26-09-2026న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. నామినేషన్ ఉపసంహరించుకున్నప్పటికీ చెల్లించిన నామినేషన్ రుసుము తిరిగి చెల్లించబడదు. నామినేషన్ దాఖలు మరియు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం రూమ్ నంబర్ 111లో ఎన్నికల అధికారి/ఉప ఎన్నికల అధికారిని సంప్రదించవచ్చు. అదనపు సమాచారం కోసం 9989487624 నంబర్‌లో సంప్రదించాలని ఎన్నికల అధికారులు సూచించారు.

## 20వ వార్డు శ్రీ కోదండ రామాలయం ఆవరణలో ఘనంగా వినాయక నిమజ్జనం

**-నిమర్జనం వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్**

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 23:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలోని 20వ వార్డు రెడ్డి కాలనీ శ్రీ కోదండ రామాలయం ఆవరణలో స్థానిక కౌన్సిలర్ దేశిడి శ్రీలేఖ - శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా పూర్తయ్యాయి. నవరాత్రుల అనంతరం స్వామివారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రామాలయం ప్రాంగణంలో నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# బిలీవర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కుంకుమ పూజలు, మహా అన్నదాన ప్రసాద వితరణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బిలీవర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుంకుమ పూజలు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెలీవర్స్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖసం



తోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన



భక్తులందరికీ, సహకరించిన ప్రతి ఒక్కరికీ బెలీవర్స్ క్లబ్ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్టపై గణేష్ నిమర్జన ఏర్పాట్లు





-ప్రజలందరూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి.
-నవరాత్రులు నియమనిష్టలతో పూజించిన వినాయకులను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి.
-నిమర్జన ప్రక్రియకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు
-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 23 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద బుధవారం రోజున గణపతి నిమర్జన వేడుకలను మున్సిపల్ చైర్మన్, కమిషనర్, పోలీస్ యంత్రాంగం స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభిం బించారు ఎంతో నిష్టతో నవరాత్రులు పూజలు నిర్వహించిన గణనాథుడిని భారీ క్రేన్ ద్వారా నిమర్జ నం చేశారు.అనంతరం ప్రభుత్వ విప్ విజయరమణ రావు ని వేదపండితులు వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వదించి సన్మానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావుమాట్లాడు తూ.పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు జరుపుకొని నేడు నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా జరుపుకోవాలని నిమర్జన వేడుకల్లో ప్రజలు సమయపాలన పాటించి నియమ నిష్ఠలతో ప్రశాంత వాతావరణంలో నిమర్జన వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. పెద్దపల్లి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్టపై నిమజ్జన వేడుకలకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు పెద్దపల్లి సబ్ డివిజన్లోని పోలీసు బలగాలను అణువణునా మోహరించి పకడ్బందీ ఏర్పాట్లు చేశారన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ శాఖ సర్వం సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ నుండి భారీ క్రేన్లను తెప్పించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా



నిర్మాణానికి పూర్తి ఏర్పాట్లు చేశామని ఈ సౌకర్యాల ను ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, విద్యుత్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ని మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

కోటగిరి (వర్ని) తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23.

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి సోంపూర్ పోచిరాం అధ్వర్యంలో జిల్లా ఇంచార్జి మాసాయిపేట యాదగిరి అదేశాల మేరకు వర్ని మండల కమిటీని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా సంగోల్లా అశోక్, ఉపాధ్యక్షులుగా సమేనా కాశీరామ్, ప్రధానా కార్యదర్శిగా నెమ్లి ప్రభాకర్, కార్యదర్శు లుగా చిట్టోళ్ల శ్రీనివాస్,ఫట్లా సాయిలు, కోశాధికా రిగా ఈబత్వార్ మారుతీ, ప్రచారకార్యదర్శిగా సిందిగిడి రవి, సలహాదారులుగా కొరోల్లా



సాయిలు,మెరుగు కశీరామ్,శివుని సాయిలు, కార్యవర్గసభులుగా ఎభత్వర్ రాజు,గంగాధర్, దశరథుడు,సంగోల్లా గంగారం, అవనూరి రాజు, అవనూరి రామ్‌చందర్ ను ఎన్నుకోవడం



జరిగిందన్నారు. అనంతరం నూతన కమిటీని బాన్సువాడ ఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పొంచిరామ్ శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

# ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



-తెలంగాణ ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోల శ్రీధర్ గౌడ్

నంగునూరు, సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక):

తెలంగాణ ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కోల శ్రీధర్ గౌడ్ నియమితుల య్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర స్థాయిలో ఫోరం బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌లు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఫోరం నాయకులు ఆకాంక్షించారు. బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తా నియామక పత్రా న్ని అందుకున్న అనంతరం కోల శ్రీధర్ గౌడ్ మాట్లాడు తూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీల ఉప సర్పంచులను సమన్వయం చేసుకుని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామపంచాయతీల పరిపాలనలో ఉప సర్పంచులకు ఉన్న బాధ్యతలు, ప్రాధాన్యతపై అవగాహన కల్పించడంతో పాటు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత వేదికలపై ప్రస్తావిస్తానని తెలిపారు.

**సమస్యలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్తా**

ఉప సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను మండల, జిల్లా స్థాయిలో సేకరించి వాటిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులతో కలిసి ఉప సర్పంచులు సమన్వయంతో పనిచేసేలా ప్రోత్సహిస్తానన్నారు. ఫోరం లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్రంలోని ఉప సర్పంచులు, ఫోరం నాయకుల సహకారం తీసుకుంటానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించి ఉప సర్పంచ్‌లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్‌తో పాటు ఫోరం నాయకులు, రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌లకు శ్రీధర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన నియామకం పట్ల పలువురు నాయకులు, ఉప సర్పంచులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# డీజే శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని డీజే ను నిషేధించాలి

-సీఎం రేవంత్ రెడ్డి కి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 23:(తెలంగాణ పత్రిక):-

అధిక శబ్దంతో నిర్వహిస్తున్న డీజే కార్యక్రమాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్ల లు, గుండె సంబంధిత సమస్య లు ఉన్నవారిపై అధిక శబ్దం ప్రతికూల ప్రభావం చూపే అవ కాశం ఉన్నందున డీజే శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. వివాహా లు, ఊరేగింపులు, పండుగలు, ఇతర వేడుకల పేరుతో పరిమితులకు మించి డీజేలు, భారీ సౌండ్ సిస్టమ్స్ వినియోగించడం వల్ల ప్రజలకు నిద్రలేమి ఆందోళన వినికిడి సమస్యలు రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి తీవ్రమైన శబ్దం అదనపు ఆరోగ్య ప్రమాదాలను కలిగించవచ్చని పేర్కొన్నారు. డీజే శబ్దం వల్లే గుండెపోటుతో మరణాలు సంభవిస్తున్నా యని నిర్ధారణ లేకుండా చెప్పడం కాకుండా, అధిక శబ్ద కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలపై ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. డీజే వినియోగంపై కఠిన నియంత్రణలు విధించాలని, నిబంధ నలకు విరుద్ధంగా అధిక శబ్దంతో నిర్వహించే కార్యక్రమాలను అరికట్టా లని సీఎం రేవంత్ రెడ్డి ని జాజుల లింగంగౌడ్ కోరారు.

# నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేసిన ఉపసర్పంచ్



కామారెడ్డి ,సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామ గ్రామాభివృద్ధి ట్రస్ట్ గడికోట ఆధ్వర్యంలో నిరుపేదలకు వృద్ధులకు రగ్గులను పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు వృద్ధులు పాల్గొన్నారు.

# కన్నేకల్లు అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం ఏర్పాటు



మాడుగులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 23:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండలం కనేకల్లు గ్రామంలో సెప్టెంబర్ లో పోషణ మాసం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సర్నాల నాగరాజు పాల్గొనడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు పిల్లలు ప్రోటీన్ అధికంగా ఉన్న పదార్థాలు తీసుకోవాలి ఆకుకూరలు తీసుకోవాలి ఇలాంటి కార్యక్రమానికి వచ్చి అవగాహన కల్పించినందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలి. మన అంగన్వాడీ బడి మన బాధ్యత అని తెలియజేశారు. సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లో మనబడి మన బాధ్యత అనే అంగన్వాడికి వచ్చి అదనపు ఆహారం బిడ్డ కోసం తినాలి అని తెలియజేశారు. గర్భిణీ బాలింతలు అంగన్వాడీ టీచర్ సోనీ, శోభ, సుజాత, మంగమ్మ, సంధ్య, మరియు చిన్నారులు పెద్దలు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపేటలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

-నిరుపేద కుటుంబాలకు అండగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు.. సర్పంచ్ మహేష్ యాదవ్




గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో బుధవారం రోజున ఆరు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ )చెక్కులను గ్రామ సర్పంచ్ మహేష్ యాదవ్ ఉప సర్పంచ్ బాబు, ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి సోషల్ మీడియా ఇంచార్జి శంకర్,ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ రాజు రెడ్డి కొంపల్లి ఆంజనేయులు మినప రాజు లక్ష్మణ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో ధీమాగా ఉంటుందని అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఆరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తానూర్ లో లడ్డుకు రూ.12వేలు

తానూర్:23సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలో బుధవారం మండపల వద్ద వినాయకుడి లడ్డుకు వేలం పాటలు నిర్వహించారు. మా లక్ష్మి ఆలయంలోని బాల గణేష్ భగవ యూత్ మండలి వద్ద గ్రామానికి చెందిన లక్ష్మణ్ 12వేలకు లడ్డును దక్కించుకున్నారు.తాలువార్ యూత్ గణేష్ మండలి వద్ద గిరోడ్ పోశెట్టి4500దక్కించుకున్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

-ఈ-మెయిల్ హ్యాక్‌తో రూ.17.20 లక్షల మోసం..
రూ.7.33 లక్షలు నిలుపుదల

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 23 సెప్టెంబర్



సైబర్ మోసాల పట్ల ప్రజలు, సంస్థలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. బ్యాంకు ఖాతా లేదా చెల్లింపు వివరాల్లో మార్పులు కోరుతూ వచ్చే ఈ-మెయిల్, వాట్సాప్ సందేశాలను ముందుగా ఫోన్‌లో నిర్ధారించుకోవాలని తెలిపారు.మనోహరాబాద్‌కు చెందిన ఎంఎల్ఆర్ ఆటో లిమిటెడ్ సంస్థ అధికారిక ఈ-మెయిల్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతా వివరాలు మార్చినట్లు నమ్మించి రూ.17,20,745 బదిలీ చేయించారు. సంస్థ ఫిర్యాదు అందుకున్న పోలీసులు లావాదేవీలను పరిశీలించి బ్యాంకులతో సమన్వయం చేశారు. దీంతోరూ.7,33,278ను నిలుపుదల చేసి, చట్టపరమైన ప్రక్రియ అనంతరం సంస్థకు తిరిగి అందజేశారు. ఈ ఘటనపై మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల సత్వర స్పందనతో నగదు తిరిగి అందడంపై ఎంఎల్ఆర్ ఆటో లిమిటెడ్ ప్రతినిధులు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద మొత్తంలో నగదు బదిలీ చేసే ముందు అకౌంట్ నంబర్, IFSC, లబ్ధిదారుడి పేరు సరిచూసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ-మెయిల్ ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ఉపయోగించాలని, అనుమానాస్పద లింకులు, అటాచ్‌మెంట్లు ఓపెన్ చేయవద్దని తెలిపారు. ఓటీపీ, పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలను ఎవరికీ చెప్పవద్దన్నారు. మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి, ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## బాలికల్లో క్రీడా ప్రతిభను వెలికి తీయడానికే రగ్బీ: సిఐ భరత్ కుమార్

-చెన్నూరు గ్రామంలో జిల్లా స్థాయి రగ్బీ పోటీలు

పాలకుర్తి,సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక):





జనగామ జిల్లా స్థాయి అస్మిత రగ్బీ సిటీ టోర్నమెంట్స్ బుధవారం పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. 15,18 సంవత్సరాల బాలికల విభాగాల్లో ఈ క్రీడా పోటీలను జనగామ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు దొంతమల్ల గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాలకుర్తి సీఐ భరత్ సుమన్, తెలంగాణ రాష్ట్ర రగ్బీ డెవలప్మెంట్ ఆఫీసర్ శేష ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..బాలికల్లో క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి రగ్బీ క్రీడ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండ రవి, ఉపాధ్యక్షులు మామిండ్ల సోమల్లు, ప్రధాన కార్యదర్శి బాలబోయిన సందీప్, చెన్నూరు ప్రధానో పాధ్యాయులు పుస్కూరి రమేష్, చెన్నూరు గ్రామ ఉపసర్పంచ్ జంపాల పుష్పలీల అంజయ్య, పాలకుర్తి ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, మాజీ ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, మాజీ సర్పంచ్ కారుపోతుల వెంకటయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. లక్ష్మణ్ తదితరులతో పాటు జనగామ జిల్లా రగ్బీ అసోసియేషన్ తరఫున ఆర్గనైజింగ్ సెక్రెటరీ రావుల కుమారస్వామి, సంయుక్త కార్యదర్శులు జోడు సంతోష్, మాచర్ల సుష్మిత, కోశాధికారి బాల బోయిన నరేష్, అసోసియేషన్ కమిటీ సభ్యులు కొంతం కుమార్, పెంతలా శరత్, ఉలెంగల మాధవి, ఐలపాక గీత, బెల్లంకొండ సాయికుమార్, మొగలగాని నరేష్, జోగు వెంకన్న, నోముల శ్రీకాంత్, చిట్యాల రఘు, అరకల సతీష్, జిట్టబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్పీ జన్మదిన వేడుకలు

-ఎస్పీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 23





జిల్లా పోలీస్ కార్యాలయంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, సిబ్బంది సమక్షంలో ఎస్పీ కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పోలీసు అధికారులు ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది చూపిన ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని ఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అంతర్జాతీయ వేదికపై సిద్దిపేట క్రీడా కిరణం





BANOTHU ESHWARI





-భారత అండర్-15 బాలికల సాఫ్ట్‌బాల్ జట్టుకు ఈశ్వరి ఎంపిక
-కూలీల కుటుంబం నుంచి దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి
-చైనాలో అక్టోబర్ 12 నుంచి 18 వరకు అంతర్జాతీయ టోర్నీ
-గట్ల మల్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అరుదైన గౌరవం
-ఈశ్వరిని ఘనంగా సన్మానించిన సిద్దిపేట జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్

నంగునూరు, సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా క్రీడా ఖ్యాతి మరోసారి అంతర్జాతీయ స్థాయికి చేరింది. మారుమూల తండాకు చెందిన నిరుపేద కుటుంబ బాలిక, సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తన ప్రతిభ, పట్టుదల, కఠోర సాధనతో భారత అండర్-15 బాలికల సాఫ్ట్‌బాల్ జట్టులో స్థానం సంపాదించింది. అక్కన్నపేట మండలం కపూర్ నాయక్ తండాకు చెందిన ఈశ్వరి చైనాలో అక్టోబర్ 12 నుంచి 18 వరకు జరగనున్న అంతర్జాతీయ అండర్-15 సాఫ్ట్‌బాల్ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన సెలక్షన్ ట్రయల్స్‌లో ఈశ్వరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించింది. కఠినమైన ఎంపిక ప్రక్రియలో తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి భారత జట్టులో చోటు దక్కించుకుంది.

### పేదరికాన్ని జయించి..

అంతర్జాతీయ స్థాయికి ఈశ్వరి అక్కన్నపేట మండలం కపూర్ నాయక్ తండాకు చెందిన వ్యవసాయ కూలీలు భానుతు ప్రభాకర్, విజయ దంపతుల ప్రథమ పుత్రిక. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు తమ కుమార్తె విద్యతో పాటు క్రీడా ప్రతిభను ప్రోత్సహించారు.

గట్ల మల్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఈశ్వరి అక్కడి ఫిజికల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ వద్ద సాఫ్ట్‌బాల్‌లో శిక్షణ పొందింది. నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయికి ఎదిగింది. ప్రస్తుతం అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశం ఆమెకు లభించింది. పాఠశాలకు గర్వకారణం -మాదాసి రమేశ్ ప్రధానోపాధ్యాయుడు, గట్ల మల్యాల ఉన్నత పాఠశాల. ఈశ్వరి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠశాల మొత్తానికి గర్వకారణమని గట్ల మల్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసి రమేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈశ్వరి క్రీడల్లోనే కాకుండా చదువులోనూ చురుగ్గా ఉంటూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఆమెను ఈ స్థాయికి తీసుకురావడంలో కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ దర్శనాల రాజ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం, హాస్టల్ వార్డెన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### గ్రామ ప్రజల ఆర్థిక సహకారం

ఈశ్వరి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఆమెకు అండగా నిలిచారు. విదేశీ పర్యటనకు సంబంధించిన అవసరాల కోసం తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గట్లమల్యాల పాఠశాల నుంచి ఒక విద్యార్థిని అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం ఇదే తొలిసారి కావడం విశేషమని గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్ పేర్కొన్నారు.

### ఈశ్వరికి ఘన సన్మానం

భారత అండర్-15 బాలికల సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికై చరిత్ర సృష్టించిన ఈశ్వరిని సిద్దిపేట జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు నేతి కైలాసం శాలువాతో సత్కరించి, నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేతి కైలాసం మాట్లాడుతూ.. చైనాలో జరగనున్న అంతర్జాతీయ పోటీల్లో ఈశ్వరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారతదేశానికి, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ సెక్రటరీ రేణుక మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని ఒక గ్రామీణ ప్రాంతానికి చెందిన బాలిక భారత సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సిద్దిపేట జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

### గ్రామీణ ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు

ఈశ్వరి విజయం గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకి కాదని నిరూపిస్తూ, కష్టపడి సాధన చేస్తే అంతర్జాతీయ స్థాయికి చేరుకోవచ్చని ఈశ్వరి తన విజయంతో చాటిచెప్పింది. చైనాలో జరిగే పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్న ఈశ్వరిపై సిద్దిపేట జిల్లా ప్రజలు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు ప్రత్యేకంగా ఆశలు పెట్టుకున్నారు.

# చలో యాదగిరిగుట్ట పోస్టర్ ఆవిష్కరణ భారీ ఎత్తున తరలిరావాలని పిలుపు

తెలంగాణ పత్రిక ఓదెల, (సెప్టెంబర్ 23:)



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న "చలో యాదగిరిగుట్ట" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఓదెల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కార్యక్రమ ఏర్పాట్లు, జిల్లా నుంచి ఉద్యమకారుల తరలింపు, ప్రయాణ ఏర్పాట్లపై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలను గుర్తించి వారికి తగిన గుర్తింపు, గౌరవం, సంక్షేమం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యమకారుల సమస్యలను సంబంధిత కమిటీ సమగ్రంగా పరిశీలించి, న్యాయబద్ధమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఉద్యమకారుల హక్కులు, సంక్షేమం, గుర్తింపు అంశాలపై చర్చించేందుకు నిర్వహిస్తున్న 9వ వార్షికోత్సవం -- చలో యాదగిరిగుట్ట కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా నుంచి భారీగా ఉద్యమకారులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆర్ఎంపీ--పీఎంపీ విభాగం రాష్ట్ర కన్వీనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ చర్లపల్లి సురేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, జిల్లా కార్యదర్శి పలకల నరసింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కందుల అశోక్ పటేల్, జిల్లా నాయకులు మేకల శ్రీనివాస్, మాచర్ల రవీందర్ గౌడ్, గోవిందుల ఎల్లస్వామి, మద్దూరి బాలు, మల్లేశం, రవీందర్, కుక్కల రాజు, తొట్ల రాములు, చర్లపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరణంలో కూడా వెలుగును పంచిన మృతుడు జంగ సుధాకర్ రెడ్డి

తెలంగాణ పత్రిక/ ఓదెల (సెప్టెంబర్ 22)




ఓదెల మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన జంగ సుధాకర్ రెడ్డి మంగళవారం పిడుగుపాటుతో మృతి చెందడంతో చనిపోతే కూడా ఇద్దరి అందులకు సూపును ప్రసాదించారు మృతుడు జంగ సుధాకర్ రెడ్డి నేత్రాలను సదా ఆశయ ఫౌండేషన్. జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మ చారి ఆధ్వర్యంలో టెక్నీషియన్ గాజుల సతీష్ నేత్ర సేకరణ చేసి ఎల్వీ ప్రసాద్ హై బ్యాంక్ కు పంపించారు నేత్రదానానికి సహకరించిన సుధాకర్ రెడ్డి భార్య పుష్ప కొడుకు కోడలు రఘువీర్ రెడ్డి వనజ కుమార్తెలు మరియు అల్లుళ్ళు రచన రంజిత్ రెడ్డి లను అభినందించిన సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు.

# కొమిర గ్రామంలో మంచినీటి

-ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైర్ చోరీ

తెలంగాణ పత్రిక. ఓదెల (సెప్టెంబర్ 23)





ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో మంగళవారం రాత్రి రెండు గ్రామాలకు మంచినీళ్ల అందించే బావి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసి కాపర్ వైర్ ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి అందులోని విలువైన కాపర్ వైర్లను దొంగిలించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేయడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఉదయాన్నే మంచినీటి మోటారు ఆన్ చేసేందుకు వచ్చిన గ్రామ పంప్ ఆపరేటర్ గమనించి సర్పంచి మరియు పలువురు అధికారులకు సమాచారం అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ లింగారెడ్డి మాట్లాడుతూ తరచుగా ఇలాంటి దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయని గతంలో కూడా మంచినీటి బావి చాలా విలువైన వైర్లను కోసుకోవడం కూడా జరిగిందని అదేవిధంగా గతంలో పోచమ్మ విగ్రహం మరియు గౌరీ లను ధ్వంసం చేసిన సంగతి అందరికీ తెలిసిందే అని అంతేకాకుండా గ్రామంలో అనేక దొంగతనాలు జరుగుతున్నాయని వెంటనే వీటిపై దర్యాప్తు చేసి దోషులను పట్టుకొని శిక్షించాలని లేకపోతే రైతులు కాకుండా గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేసి, దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు సంస్కృతిక కార్యక్రమాలు



బీరుపూర్, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని శాంతి స్తూపం వద్ద గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా వినాయకుడికి పసుపు కుంకుమలు పండ్లు పూలు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గణపతికి నిత్య పూజ హోమం దీప అలంకరణ సరస్వతి పూజ నైవేద్యాల సమర్పణ కుంకుమ పూజ అన్నదానం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సంస్కృత కార్యక్రమాలు నిర్వహించి ఆకర్షణగా నిలిచారు. సంస్కృతిక కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన వారికి మెమొంటోలను బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన దాతగా పూడూరు శేఖర్ సప్న దంపతులు వ్యవహరిం చడంతో వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఎనుమట్ల హరీష్ గణేష్ భక్త మండలి ఉత్సవ కమిటీ కన్వీనర్ పూడూరు సతీష్ చందోలి రమేష్ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుని శోభాయాత్ర

-సంస్కృతిక పాటలతో అలరించిన.. విద్యార్థులు

ముధోల్:23సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)





మండల కేంద్రమైన తానూర్ వాగ్దేవి విద్యానికేతన్ హై స్కూల్, వాసవి పాఠశాలలో తొమ్మిది రోజులుగా భక్తి శ్రద్ధలతో గణపయ్యకు పూజలను నిర్వహించారు. బుధవారం వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో వినాయకుని శోభ యాత్ర గ్రామంలోని ప్రధాన వీధిలో గుండా డీజే మధ్య ఊరేగింపు చేపట్టారు. దీంతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాటల పైన నృత్యాలు చేయడంతో పలువురుని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి ఈకార్యక్రమాంతో గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది అనంతరం స్థానిక చెరువుల్లో వినాయకుని నిమజ్జనం చేశారు.

# యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23.

కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భగత్ సింగ్ 119వ. జయంతి సందర్భంగా అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ పిడి.ఎస్.యు. పివైఎల్ పిఓడబ్ల్యు. ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించడం జరిగింది. సదస్సుకు పి ఓ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు బి.నాగమణి అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో ముఖ్య వక్తగా సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ.... అమెరికా ఆధిపత్య ధోరణులు, యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. షాహిద్ భగత్ సింగ్ చూపిన ధైర్యం, త్యాగం, సామాజిక మార్పు కోసం సాగించిన పోరాట స్ఫూర్తితో యువత, విద్యార్థులు, మహిళలు ముందుకు సాగాలని, ప్రపంచంలో శాంతి, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం ప్రజల ఐక్య పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు బి. నాగమణి ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు కళావతి, లక్ష్మి లు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుకు సంబందిత శాఖలన్నీ సన్నద్ధం కావాలి






-డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియలు వెంటనే పూర్తి చేయాలి

-రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 23

వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని జిల్లాల్లో అధికారులు తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసా య శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం వ్యవసాయ శాఖ కార్యదర్శి, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో హైదరాబాదు నుంచి వరి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు, డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ (ఫార్మర్ ఐడీ నమోదు) ప్రక్రియలపై ఇతర ఉన్నతాధికారులతో కలిసి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూఅన్ని జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. తగినన్ని లారీలు, టార్పాలిన్ లు, గన్నీ సంచులు ,హమాలీలు,సామాగ్రి సమకూర్చుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికా రుల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన ఏడు రకాల సన్న వరి వడ్లు పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందిస్తామన్నారు. రికార్డుల ప్రకారం 10 లక్షల 50 వేలకు పైగా రైతులు దాదాపు 34 లక్షల 84 వేల ఎకరాల్లో సన్న వరి రకాలు సాగు చేశారని అన్నారు. డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియలు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ ద్వారా రైతులకు వ్యవసాయ సంబంధిత అనేక అంశాల్లో ఉపయోగాలు ఉంటాయన్నారు. డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహణలో గ్రామీణ స్థాయిలో స్థానికంగా వ్యవసాయ అంశాలపై అవగాహన ఉన్న వారిని వాలంటీర్లుగా నియమించుకోవాలని పేర్కొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వేల వివరాలను జిల్లాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వ ర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, సివిల్ సప్లై అధికారి నిత్యానంద లు పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ వివరాలను సమీక్షించారు. మిగిలిన రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే ను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీసీలో డి ఆర్ డి వో శ్రీనివాస్ రావు, కో ఆపరేటివ్ శాఖ అధికారి పద్మ,ఇ తర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనానికి రూ.30 లక్షలు మంజూరు



నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవన సౌకర్యాల కోసం సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ. 30 లక్షల నిధుల మంజూరికి హామీ ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజక వర్గ బాధ్యుడు కుచాడి శ్రీహరి రావు తెలిపారు. బుధవారం హైదరాబాద్ లోని అయన నివాసం లో కలిసి అంబేద్కర్ భవన పరిస్థిని మంత్రికి వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. భవనం లోపల ప్రతి ధ్వని నివారణ, అతిథుల సౌలభ్యం కోసం కుర్చీలు, ఇతరాత్ర అవసరమైన సౌకర్యాలు కల్పించి అంబెద్కర్ భవనంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో వివరించారు. స్పందించిన మంత్రి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు శ్రీహరి రావు వెల్లడించారు. ఆయన వెంట సారంగాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అబ్దుల్ హాది, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు కొంతం మురళీధర్, మధుకర్, అనిల్ తదితరులు ఉన్నారు.

## దుర్గపు సుజాత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23 కరీంనగర్ జిల్లా

కేశవపట్నం మండలం తాడికల్ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు దుర్గపు సుజాత ఇటీవల మృతి చెందడంతో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. తాడికల్ గ్రామంలోని దుర్గపు సుజాత నివాసానికి వెళ్లిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం దుర్గపు సుజాత ఎనలేని సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన ఆమె సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధికి ఆమె చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. దుర్గపు సుజాత కుమారుడు, కుమార్తె చదువుల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. వారు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షుడు బండారు తిరుపతి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా పులిహోర పంపిణి : ఉప సర్పంచ్ ఫారుక్

తానూర్:23సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



గణేష్ నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని తానూరు మండల కేంద్రంలో ఉప సర్పంచ్ ఫారుక్ ఆధ్వర్యంలో బాల గణేష్ మండలి వద్ద భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. నిమజ్జనోత్సవానికి తరలివచ్చిన భక్తులు, ప్రజలకు పులిహోరను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. గణేష్ నిమజ్జనోత్సవంలో పులిహోర పంపిణీ చేయడం ద్వారా మతసామరస్యాన్ని చాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శివాజీ పాటిల్, డాక్టర్ జె.చంద్రకాంత్, ఆలయ పూజారి సచిన్ పాఠక్, వార్డ్ మెంబర్ వాజిద్, సుభాష్, బాలాజీ, దీపక్, మల్లేష్,యువకులు, చిన్నారులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి ముందే భద్రాచలం ఆలయ పనులు పూర్తి చేయాలి







-ప్రతి మూడు రోజులకు ఒక లిఫ్ట్ పనిని పూర్తి చేసేలా వేగం పెంచాలి.
-రాతి పనులకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ రోజువారీ లక్ష్యాలు నిర్దేశించాలి.
-నాణ్యత, శాస్త్రోక్తత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ వద్దు.
-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేలా వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో పనులు నిర్వహించాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బుధవారం భద్రాచలం చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుగా శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదుపరి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి మంత్రి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉత్తర ద్వారం వద్ద ఉన్న దమ్మక్క విగ్రహం ప్రాంతం నుంచి పరిశీలన ప్రారంభించి, వివిధ నిర్మాణ పనుల పురోగతి, ప్రస్తుత దశ, పూర్తికి అవసరమైన సమయం, మానవ వనరులు, నిర్మాణ సామగ్రి తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లిఫ్టులు, స్లాబ్‌లు, రాతి పనులు, రహదారుల అభివృద్ధి, నిర్మాణ సామగ్రి లభ్యత, సిబ్బంది సమీకరణ, అదనపు నిధులు, సాంకేతిక సమన్వయం తదితర అంశాలపై పనుల వారీగా పురోగతిని పరిశీలించారు. ప్రతి విభాగానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించి, వారంవారీ ప్రణాళిక ప్రకారం పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 275 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే పనులు వేగం పుంజుకున్నాయని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేసేందుకు అధికారులు సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని తెలిపారు. శ్రీరామనవమికి ముందుగానే ప్రధాన పనులు పూర్తయ్యేలా రివర్స్ ప్లానింగ్ రూపొందించుకోవాలని, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయం, మాడ వీధులు, అంతర్గత ప్రాకారం, బాహ్య ప్రాకారం తదితర ప్రాంతాల్లో చేపడుతున్న పనులను ముందుగానే పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. లిఫ్ట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి ప్రతి మూడు రోజులకు ఒక లిఫ్ట్ పనిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన మానవ వనరులను పెంచుకోవాలని, సిబ్బంది కొరత వల్ల పనులు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నిర్మాణ సామగ్రి అందుబాటులో లేక పనులకు అంతరాయం కలగకుండా సెంటరింగ్ తదితర సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట బూమ్ పంపులు, ఇతర యంత్ర పరికరాలను వినియోగించి పనుల సామర్థ్యాన్ని పెంచాలని తెలిపారు. స్లాబ్ పనుల్లో ఒక దశ పూర్తయ్యే వరకు తదుపరి దశకు సంబంధించిన ఏర్పాట్లు ఆలస్యం కాకుండా సమాంతరంగా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. పనుల మధ్య ఖాళీ సమయం తగ్గించి నిరంతరాయంగా నిర్మాణ కార్యకలాపాలు కొనసాగేలా సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రతి పనికి వారంవారీ లక్ష్యాలను నిర్దేశించి, ఆ లక్ష్యాల మేరకు పురోగతి లేకపోతే కారణాలను వెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు. రాతి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన నిపుణులు, సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించి రోజువారీ లక్ష్యాలతో పనులు నిర్వహించాలని తెలిపారు. చివరి దశలో రాతి పనులు పెండింగ్‌లో ఉండకుండా ముందుగానే పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. గతంలో చేపట్టిన భారీ ఆలయ, జాతర ప్రాంతాల నిర్మాణ పనుల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ఆలయ నిర్మాణంలో నాణ్యతతో పాటు శాస్త్రోక్తతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ఆలయ సంప్రదాయాలు, నిర్మాణ విధానాలకు అనుగుణంగా పనులు సాగుతున్నాయా అనే అంశాన్ని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. నిర్మాణ నాణ్యతలో ఎలాంటి లోపాలకు తావులేకుండా పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసర రహదారుల అభివృద్ధికి సంబంధించి సుమారు రూ. 25 కోట్ల ప్రతిపాదనను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను సమన్వయంతో అభివృద్ధి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. ఆలయ పనుల పురోగతిపై ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని తెలిపారు. నిర్ణీత గడువులు, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సమన్వయంతో పనిచేసి పనులను సకాలంలో పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, ఇంజనీరింగ్ అధికారులు, ఆర్కిటెక్ట్‌లు, సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

-లింబా కె లో మహిళా సమైఖ్య భవనం , హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)



గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ప్రతి గ్రామానికి అభివృద్ధి పనుల కోసం 60 లక్షల నుండి కోటీ రూపాయల వరకు నిధులు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.లింబా కె గ్రామం లో 20లక్షల నిధులతో నిర్మించినా మహిళ సమైక్య భవనం, అదే విధంగా హెల్త్ సెంటర్ ప్రారంభం, అదే విధంగా 12 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న అంగన్ వాడి భవన నిర్మాణనికి భూమి పూజ చేసిన సందర్భంగా అయన మాట్లాడారు.. అదే విధంగా లింబా బి గ్రామం లో 30 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న గోదాం నిర్మాణనికి అయన భూమి పూజ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రతి గ్రామానికి పెద్ద మొత్తం లో నిధులు ఇవ్వడం జరిగిందని, ఐక్యంగా ఉండి, గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలింది గా సూచించారు.. పది సంవత్సరాల పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా గ్రామాలు అభివృద్ధి లో వెనుక బడ్డాయన్నారు..

**ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు లింబా కె, లింబా బి గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది. డప్పుచప్పులతో, మహిళలు మంగళ హారతులు, పూలు చల్లుతూ స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా సర్పంచులు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు ఇస్తున్న ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి తో పాటు, నాయకులు అధికారులు సర్పంచ్ లు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు





-భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
-వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్, 23 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలోని గోదావరిఖని గోదావరి బ్రిడ్జి వద్ద వినాయక నిమర్జన ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షరామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, (స్థానిక సంస్థల అదనపు కలెక్టర్) జె. అరుణశ్రీతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన భద్రతా , సౌకర్యాల ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన పాయింట్ల వద్ద మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి, నిమజ్జనం పూర్తయ్యే వరకు పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య చర్యలను నిరంతరం చేపట్టాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేర బ్యారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి, నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లను, క్రేన్ల మరమ్మతులు చేసేందుకు మెకానిక్‌లను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని తెలిపారు.?ఈ పరిశీలన కార్యక్రమంలో ఏసీపీ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ రోజూ ఘనంగా గణనాథుడి పూజలు

**-భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు**

**మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 సెప్టెంబర్**






మెదక్ పట్టణం స్థానిక శిశుమందిర్ వేణుగోపాల స్వామి గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పదవ రోజు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే మండపం వద్దకు భక్తులు చేరుకుని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతికి పుష్పాలతో అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించారు. భక్తులు కుటుంబ సమేతంగా మండపానికి చేరుకుని పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ మండపం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పదవ రోజు పూజల సందర్భంగా భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో కూడా పెద్ద సంఖ్యలో భక్తులు మండపం వద్దకు చేరుకుని హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల్లో భక్తిమయ వాతావరణం నెలకొంది. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తులు క్రమశిక్షణతో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్సవాలను కొనసాగించారు. ఈ పూజా కార్యక్రమంలో పూజారి శంకర్ పంతులు నిర్వాహకులు మనోజ్ యాదవ్,పూల శ్రీకాంత్, గోపీ,విలాస్,తేజ,తధితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో నూతన యాదవ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక

**కల్వకుర్తి నియోజకవర్గం డివిజన్ ప్రతినిధి**

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23**



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో నూతనంగా యాదవ సంఘం అధ్యక్షుడిగా మార మోని శ్రీనివాసులు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తలకొండపల్లి వెటర్నరీ డాక్టర్ శంకర్ సార్ చేతుల మీదుగా వినతిపత్రం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ ఎన్నిడ్ల రవీందర్ రెడ్డి గారు తలకొండపల్లి గౌరవ యాదవ సంఘం అధ్యక్షుడు కటికల యాదయ్య గారు వివిధ గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులు కూడా రావడం జరిగింది అదేవిధంగా అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన మారుమోను శ్రీను అనే నేను చంద్రధన గ్రామా యాదవ సంఘానికి మండలంలోని ప్రత్యేక గుర్తింపు తెస్తానని అదేవిధంగా యాదవులకు ప్రజా ప్రభుత్వం తరపున ప్రతి యాదవ సభ్యునికి గొర్ల యూనిట్ వచ్చేదాకా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని యాదవ సంఘ సమక్షంలో ప్రమాణం చేస్తున్నాను ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అజయ్ రాజు అంకుష్ చంద్రధన ఉపాధ్యక్షుడు కొమురయ్య యాదవ మాజీ అధ్యక్షులు నిదురం చెన్నయ్య నిదురం యాదయ్య ఆవుల రాజయ్య బాలకిష్టి కటికల శేఖర్ ఖ.మల్లేష్ చీ.యాదయ్య ూా.గణేష్ చీ.రాజు జు.చెన్నయ్య చీ.చెన్నయ్య చీ.చెన్నయ్య చీ.సీనయ్య చీ.కృష్ణయ్య ఎ. పాండు చీ.కురుమయ్య ఎ.నరసింహ చీ. జంగయ్య చీ.అశోక్ చీ.శేఖర్ దీ శేఖర్ చీ.నరేష్ ఎ.రాజు చీ.నవీన్ ఎ.శ్రీను ఎ.చందు వీ.బిచ్చమయ్య ఎ.రాములు ఙ.రాజు ఎ.జంగయ్య ఎ.మహేష్ చీ.శివకుమార్ ూామల్లేష్ చీ.కుమార్ చీ.శ్రీశైలం పాండు చీ.శేఖర్ ూా.తిరుపతయ్య చీ.రాఘవేందర్ వీ.రామచంద్రయ్య దీ శ్రీను జు.అంజి తదితరులు పాల్గొనడం జరిగింది

# మృతురాలి కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

**-మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం**

**కల్వకుర్తి నియోజకవర్గం డివిజన్ ప్రతినిధి**

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23**



కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన చాట్ల పోచమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందారు. నాగిళ్ల సర్పంచ్ పాలకూర్ల సంతోష రాజు గౌడ్ గారి ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి గారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తయ్య, దీ=ూ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సురమల సత్తయ్య, బండ నరసింహ, నాగిళ్ల మహేష్, పల్లెటూరు చంద్రయ్య, నేమురి యాదయ్య, వార్డు సభ్యులు చాట్ల లక్ష్మి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**-భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు.. కటాక్షపూర్ చెరువు వద్ద అధికారుల పర్యవేక్షణ**

**ఆత్మకూర్: సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక):**





ఆత్మకూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో కొలువుదీరిన గణనాథులకు బుధవారం భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయా గ్రామాల నుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో గణపతి విగ్రహాలను ఊరేగింపుగా కటాక్షపూర్ చెరువు నిమజ్జన ప్రాంతానికి తీసుకువచ్చారు. భక్తులు గణపతి నామస్మరణలు, జై బోలో గణేష్ మహారాజ్ నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. కటాక్షపూర్ చెరువు వద్ద అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయడంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కొనసాగింది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ భక్తులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్, ఏసీపీ సతీష్ బాబు, సీఐ బాబులాల్, తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి కటాక్షపూర్ నిమజ్జన ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అలాగే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి, కటాక్షపూర్ సర్పంచ్ షబానా గఫూర్, హౌస్ బుజుర్గు సర్పంచ్ మౌలా అయా శాఖల అధికారులు తదితరులు నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి కార్యక్రమం సజావుగా జరిగేలా సహకరించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన భక్తులు, నిమజ్జన సమయంలో "గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా" అంటూ గణనాథుడికి కన్నీటి వీడ్కోలు పలికారు. భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహం, అధికారుల సమన్వయంతో కటాక్షపూర్ చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటాం

**-కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటాం**

**-వేతనాల పెంపు, పనిభద్రతకు కృషి**

**-కార్పొరేషన్ కార్మికులకు యూనిఫారాలు, కాస్మొటిక్స్ పంపిణీ**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక):**





సమాజ నిర్మాణంలో నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి సంపూర్ణంగా కట్టుబడి ఉంటామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు వారికి మెరుగైన వేతనాలు, పనిభద్రత కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొత్తగూడెం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రెండేళ్లకు సంబంధించిన యూనిఫారాలు, కాస్మొటిక్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథులుగా హాజరై కార్మికులకు యూనిఫారాలు, సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతతో పాటు ప్రజలకు ప్రాథమిక సేవలు అందించడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విధి నిర్వహణలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు పని ప్రదేశాల్లో భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా కార్మికుల వేతనాల పెంపునకు కృషి చేస్తామని, చట్టబద్ధంగా వారికి అందాల్సిన సదుపాయాలు, ప్రయోజనాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రమజీవుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ విజయానంద్, కార్పొరేటర్లు బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మ, ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, నాయకులు కంచర్ల జమలయ్య, యూసఫ్, గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి చేసిన సర్పంచ్ మీసాల రామచంద్రయ్య




**తెలంగాణ పత్రిక గుండ్లపల్లి సెప్టెంబర్ 23**

గుండ్లపల్లి ( డిండి ) మండలం చెరుకుపల్లి గ్రామపంచాయతీ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్నటువంటి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు రేషన్ కార్డు దారులకు చెరుకుపల్లి పంచాయతీ సెక్రెటరీ చిరంజీవులు, జీపీఓ రమేష్ మరియు సర్పంచ్ మీసాల రామచంద్రయ్యల చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల శశిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బొడ్డు చిట్టెమ్మ పాండు, వార్డు మెంబర్లు ఆలేటి చిన్న అంజయ్య, నూతన గంటి బుచ్చమ్మ, నక్క శ్రీను,రేషన్ డీలర్లు సలావుద్దీన్ జగన్, గ్రామ పెద్దలు మంద వెంకట్ రెడ్డి , అడపాల రామ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ లింగమయ్య,ముచ్చర్ల సైదులు, ప్రశాంత్ రెడ్డి,శేఖర్,కొండల్, నక్క లక్ష్మీనారాయణ, వహీద్ అడపాల సుధాకర్ రెడ్డి, గ్రామం పంచాయతీ సిబ్బంది తెలంగాణ పత్రిక దేవరకొండ నియోజకవర్గ ఆర్సి మీసాల రజనీకాంత్, గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వర్షాల దృష్ట్యా నేడు, రేపు పాఠశాలలకు సెలవులు

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్,**




**భద్రాద్రి కొత్త గూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23**

జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికలు ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, విద్యార్థుల భద్రత దృష్ట్యా జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెప్టెంబర్ 23, 24 తేదీల్లో రెండు రోజులు సెలవులు ప్రకటించారు. వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేదా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్ని మండలాల ఎంఈఓలు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు సంబంధిత ఆర్ సి ఓ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల నేపథ్యంలో సంబంధిత అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# అక్టోబర్ 1 లోపు LPG సిలిండర్ సబ్సిడీ వినియోగదారులు వ-ఖ్జ పూర్తి చేసుకోవాలి

**-అక్టోబర్ 1 నుండి సబ్సిడీ LPG రీఫిల్‌కు ఆధార్ వ-ఖ్జ తప్పనిసరి**

**-జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానంద**

**మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 23**



గృహా వినియోగ LPG సిలిండర్లను సబ్సిడీతో పొందుతున్న వినియోగదారులు అక్టోబర్ 1, 2026లోపు ఆధార్ ఆధారిత వ-KYC (Biometric Aadhaar Authentication) పూర్తి చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నిత్యానంద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే వ-KYC పూర్తి చేసుకున్న వినియోగదారులు మళ్లీ వ-KYC చేసుకోవాల్సిన అవసరం లేదు. వ-KYC పూర్తి చేయని వినియోగదారులు LPG సిలిండర్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్ ఇంటి వద్దకు వచ్చినప్పుడు, సంబంధిత LPG ఏజెన్సీ/డిస్ట్రిబ్యూటర్ వద్దకు వెళ్లి, లేదా సంబంధిత ఆయిల్ కంపెనీ మొబైల్ యాప్ ద్వారా ఇంటి నుంచే వ-KYC పూర్తి చేసుకోవచ్చన్నారు .Indane వినియోగదారులు IndianOil ONE, Bharatgas వినియోగదారులు HelloBPCL, HP Gas వినియోగదారులు HP PĀ మొబైల్ యాప్‌ల ద్వారా వ-KYC పూర్తి చేసుకునే అవకాశం ఉందనీ,వ-KYC ప్రక్రియ ద్వారా సబ్సిడీ ప్రయోజనం అర్హత కలిగిన నిజమైన వినియోగదారులకు మాత్రమే అందేలా చూడడంతో పాటు, డూప్లికేట్ అనర్హమైన LPG కనెక్షన్లను నివారించడానికి వీలు కలుగుతుందని తెలిపారు. కావున వ-KYC పూర్తి చేయని *LPG* వినియోగదారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పై మూడు మార్గాలలో ఏదైనా ఒకదాని ద్వారా అక్టోబర్ 1లోపు వ-KYC పూర్తి చేసుకోవాలని అధికారులు కోరారు. LPG సేవలకు సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్: 1800 2333 55 ను సంప్రదించలన్నారు.

## యూసుఫ్ పేటలో కారుపై గణనాథుడి ఊరేగింపు

-యువకుల చిందులతో సందడిగా నిమజ్జన శోభాయాత్ర



పాపన్నపేట, సెప్టెంబర్ 23:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం యూసుఫ్ పేట గ్రామంలో గణేష్ నిమజ్జోత్సవం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. సాధారణంగా ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర వాహనాలపై గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తుండగా.. యూసుఫ్ పేటలో మాత్రం వినూత్నంగా కారుపై గణనాథుడిని అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. పూలమాలలు, పచ్చని ఆకులతో గణనాథుడిని అందంగా అలంకరించి కారుపై ప్రతిష్టించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. గణనాథుడి ఊరేగింపు సాగుతున్న సమయంలో యువకులు రంగులు చల్లుకుంటూ, డప్పుల మోతకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. చిన్నారులు, యువత ఉత్సాహంగా నిమజ్జన శోభాయాత్రలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది, భక్తులు గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు.

## కబడ్డీ కూతకు క్రీడాకారుల సై!

-జిల్లా స్థాయి ఎంపికల్లో 100 మంది.. రాష్ట్ర పోటీలకు 24 మంది ఎంపిక



పాపన్నపేట, సెప్టెంబర్ 23:(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు క్రీడాకారులు సిద్ధమయ్యారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో జిల్లా స్థాయి జూనియర్, సబ్ జూనియర్ కబడ్డీ ఎంపిక పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 100 మంది బాలబాలికలు ఈ ఎంపికల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఎంపిక పోటీలను పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, హెచ్ఎం మహేశ్వర్ ప్రారంభించారు. క్రీడాకారులు హోరాహోరీగా తలపడుతూ తమ సత్తా చాటుకున్నారు.

**రాష్ట్రస్థాయికి 24 మంది**

ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన 20 ఏళ్లలోపు బాలబాలికల నుంచి 24 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు పాపన్నపేట ఫిజికల్ డైరెక్టర్ రమేష్ తెలిపారు. సిరిసిల్లలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో వీరు మెదక్ జిల్లా తరఫున పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పోతంగల్ మండల అధ్యక్షుడిగా గంధపు దత్తు

-జర్నలిస్టులు అంటేనే ప్రజలకు సమాచార వారధి..
-డాక్టర్ ఎం.ఏ. హకీమ్ అధ్యక్షునికి శాలువాతో ఘన సన్మానం



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23.

పోతంగల్ ఉమ్మడి మండలాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా గంధపు దత్తు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్ ఎం.ఏ. హకీమ్ పాల్గొని నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ఏ. అకీమ్ మాట్లాడుతూ.. ప్రజలకు సమాచారం!! చేరవేయడంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక అంశాలు వేగంగా ప్రజల వద్దకు చేరుతున్నాయని తెలిపారు. ప్రజలకు, పాలనకు మధ్య మీడియా ఒక సమాచార వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

# నిర్మల్ జిల్లా అధ్యక్షుడు అండ్ జనరల్ సెక్రెటరీగా నియామకం





-ఉత్తర్వులు జారిచేసిన జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ జర్నలిస్టు జేఏసీ నిర్మల్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. రాష్ట్ర జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్, ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా చింతపండు నర్సయ్య నిర్మల్ ప్రధాన కార్యదర్శిగా ఎనుగందుల సతీష్ గా నియమిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. సమాజ సేవ కోసం అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూన్న జర్నలిస్టులకు సమతుల్య న్యాయం జరగడం లేదని, అలాగే వివిధ శాఖలకు ఎమ్మెల్సీలు ఉన్నట్లే జర్నలిస్టుల కూడా గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇవ్వాల్సిందేనని చైర్మన్ ఉత్తర్వులో పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై శాసనమండలిలో గళం విప్పేందుకు గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇచ్చినట్లయితే జర్నలిస్టులకు సమన్వయ న్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ సాధనే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరూ తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ లో (జేఏసీలో) చేరాలని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే హైదరాబాద్ కేంద్రంగా జర్నలిస్టుల సమరభేరి కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని మన డిమాండ్లు నెరవేరేవరకు పోరాటం చేయాలని తెలిపారు. మాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన జేఏసీ చైర్మన్, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ‘నేను కలలు కన్న భారత్’పై చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు

-సెప్టెంబర్ 25, 26 తేదీల్లో సిద్దిపేట జిల్లాలో నిర్వహణ
-విద్యార్థుల ఆలోచనలు, సృజనాత్మకతకు వేదికగా ‘సేవా సంకల్ప అభియాన్’

నంగునూరు, సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక)

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా సిద్ధిపేట జిల్లాలోని పలు పాఠశాలల్లో ‘నేను కలలు కన్న భారత్’ అనే అంశంపై చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించనున్నట్లు బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, సేవా సంకల్ప అభియాన్ జిల్లా కన్వీనర్ ఖమ్మం వేంకటేశం, కార్యదర్శి వాసరి యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 25, 26 తేదీల్లో నిర్దేశించిన పాఠశాలల్లో ఈ పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయిదవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చిత్రలేఖన పోటీ నిర్వహించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, ప్రాజెక్టుల ద్వారా దేశంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రతిబింబించేలా చిత్రాలను రూపొందించాల్సి ఉంటుంది. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతల వివరాలతో కూడిన డ్రాయింగ్ షీట్లను సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయానికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించి, ఎంపికైన చిత్రాలను రాష్ట్ర పార్టీకి పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో చిత్రలేఖన పోటీల విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 1,00,000ల నగదు,, ద్వితీయ బహుమతిగా రూ. 50,000ల నగదు,, తృతీయ బహుమతిగా ఇద్దరికి రూ. 25,000ల నగదు, చొప్పున అందజేయనున్నట్లు ప్రకటించారు. అయిదవ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నారు. “ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పథకాలు -- పాలన -- 2047 వికసిత భారత్” అనే అంశంపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాల్సి ఉంటుందన్నారు. 2047 నాటికి భారత్ ఎలా ఉండాలి, దేశ అభివృద్ధిపై విద్యార్థుల ఆలోచనలు, ఆశయాలు, భవిష్యత్ దృష్టికోణం వంటి అంశాలను ఉపన్యాసంలో ప్రస్తావించాల్సి ఉంటుందని తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించి, వారి వివరాలను జిల్లా పార్టీకి పంపను న్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేసిన అనంతరం రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఉపన్యాస పోటీల రాష్ట్రస్థాయి విజేతలకు కూడా ప్రథమ బహుమతిగా రూ. 1,00,000ల నగదు, ద్వితీయ బహుమతిగా రూ. 50,000ల నగదు, తృతీయ బహుమతిగా ఇద్దరికి రూ. 25,000ల నగదు, చొప్పున అందిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 25, 26 తేదీల్లో జిల్లాలోని నిర్దేశించిన పాఠశాలల్లో పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, పట్టణ స్థాయి బాధ్యులు సమన్వయంతో పనిచేయాలని బీజేపీ జిల్లా నాయకత్వం కోరింది. విద్యార్థులకు పోటీ అంశాలను ముందుగానే తెలియజేసి, వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని సూచించింది. విద్యార్థుల్లో దేశాభివృద్ధిపై ఆలోచనా విధానం, సృజనాత్మకత, భావ వ్యక్తీకరణ సామర్థ్యాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని తెలిపారు. పార్టీ జిల్లా, మండల, పట్టణ స్థాయి బాధ్యులు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన గిరిజన క్రీడాకారులను అభినందించిన ఐటీడీఏ పీఓ

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23:



కొత్తగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్టోబర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు మహబూబాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. అథ్లెటిక్స్‌లో ఎం. చరణ్ (600 మీటర్ల పరుగు), పి. కౌశిక్ (కిడ్స్ జావెలిన్ త్రో), రామకృష్ణ (హైజంప్), బి. హర్ష (లాంగ్ జంప్), పి. భరత్ (కిడ్స్ జావెలిన్ త్రో), జి. రాకేష్ (600 మీటర్ల పరుగు) రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బాస్కెట్‌బాల్‌లో డి. ఆర్యన్ (అండర్-17), కే. రేవంత్ (అండర్-14), ఏ. శివ (అండర్-14), హ్యాండ్‌బాల్‌లో పి. రాజకుమార్, కే. నిశాంత్, ఏ. రణధీర్ (అండర్-17), బి. సంజయ్, బి. రాజకుమార్, ఈ. రాజేష్ (అండర్-14) రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ లెనిన్ వత్సల్ టోప్పో అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దుతున్న ఇరుప దేవేందర్, అథ్లెటిక్స్ కోచ్ ధనాజీ, బాస్కెట్‌బాల్ కోచ్ వెంకటేశ్వర్లు, హ్యాండ్‌బాల్ కోచ్ సుధీర్‌తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. గిరిజన విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందిస్తూ, వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

# ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీల ఏర్పాటు

- దేవులపల్లి రాజేందర్
-నవంబర్ నెలలో సిద్దిపేటలో మాదిగల సమస్యలపై భారీ బహిరంగ సభ

నంగునూరు, సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక):

తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)ను సిద్దిపేట జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు మండలాల వారీగా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రాజేందర్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేదాస్ మోహన్ నాయకత్వంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో సంస్థను బలోపేతం చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా మండలాల పర్యటనలు నిర్వహిస్తూ నూతన మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మండలాల పర్యటనలో భాగంగా ఆయా ప్రాంతాల్లోని మాదిగలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటున్నామని దేవులపల్లి రాజేందర్ తెలిపారు. సంస్థ నిర్మాణానికి మండలాల్లో మాదిగల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని 30 మండలాలకు మండల అధ్యక్షులను నియమించేందుకు జిల్లావ్యాప్తంగా పర్యటిస్తున్నట్లు తెలిపారు. మాదిగలను జిల్లా వ్యాప్తంగా ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని అన్నారు.

**నవంబర్‌లో భారీ బహిరంగ సభ**

జిల్లా వ్యాప్తంగా మాదిగలను సమీకరించిన అనంతరం నవంబర్ నెలలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో మాదిగల సమస్యలపై భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు దేవులపల్లి రాజేందర్ తెలిపారు. సభ ద్వారా మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా, ఎస్సీల కోసం కేటాయించిన సంక్షేమ పథకాలను అర్హులైన ఎస్సీలకే అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షల సహాయం అందించాలని చెప్పారు. జీవో నంబర్



58, 59 కింద పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారికి రూ. 25 వేల వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మాదిగల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను కొనసాగిస్తామని దేవులపల్లి రాజేందర్ తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఎయిర్‌పోర్టుకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి భీష్మచారి

**తెలంగాణ పత్రిక ఓదెల సెప్టెంబర్ 23**



తెలంగాణ ఉద్యమ యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు వరంగల్ ఎనుమాముల ఎయిర్‌పోర్టుకు పెట్టాలని ఓదెల పద్మశాలి సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సదా ఆశయ ఫౌండేషన్ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు మెరుగు భీష్మచారి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఫౌండేషన్ పేర్కొంది. నిజాం వ్యతిరేక పోరాటం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ఆయన ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడారని తెలిపింది. వరంగల్‌కు చారిత్రక, సాంస్కృతికంగా ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, అలాంటి ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న విమానాశ్రయానికి తెలంగాణ సమాజానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడి పేరు పెట్టడం ద్వారా ఆయన సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసినట్లవుతుందని సంఘం పేర్కొంది. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను యువతకు, విద్యార్థులకు తెలియజేసే విధంగా విమానాశ్రయంలో ఆయన పేరుతో స్మారక ప్రదేశం ఏర్పాటు చేయడంతో పాటు, ఆయన సేవలను ప్రతిబింబించే సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ఫౌండేషన్ సూచించింది. వరంగల్ ఎనుమాముల ఎయిర్‌పోర్టుకు "కొండా లక్ష్మణ్ బాపూజీ అంతర్జాతీయ విమానాశ్రయం"గా నామకరణం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సదాశయ ఫౌండేషన్ తరపున కోరుతున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలకు తగిన గౌరవం కల్పించడం సమాజం, ప్రభుత్వాల బాధ్యత అని వారు పేర్కొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 వరకు అవకాశం

**-ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి.**

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 23:**





ప్రత్యేక సమగ్ర సవరణ--2026లో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించిన నోటీసుల పంపిణీని త్వరగా పూర్తి చేయాలని ఎన్నికల నమోదు అధికారి, ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఆర్డీవో కృష్ణవేణి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లా రెవెన్యూ కార్యాలయంలో 109--ములుగు శాసనసభ నియోజకవర్గానికి సంబంధించిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో, సమావేశం నిర్వహించి, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతి, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసుల పంపిణీ, దరఖాస్తులు, అభ్యంతరాలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌పై చర్చించారు. ప్రత్యేక సమగ్ర సవరణలో గుర్తించిన మ్యాపింగ్ కాని వ్యత్యాస కేసులకు సంబంధించి మొత్తం 41,900 నోటీసులు రూపొందించినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటివరకు 38,571 నోటీసులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన నోటీసుల పంపిణీని నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. గత వారం నుంచి బుధవారం వరకు వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలకు సంబంధించిన జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ప్రత్యేక సమగ్ర సవరణపై ఏవైనా సూచనలు ఉంటే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఓటరు జాబితా సవరణకు భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్‌ను సమావేశంలో వివరించారు. 2026 నవంబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. 2023 నవంబర్ 1 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, తత్సమాన విద్యార్హత పొందిన అర్హులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నమూనా--18లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 28న బహిరంగ ప్రకటన జారీ చేస్తారని, అక్టోబర్ 15న మొదటి పునఃప్రచురణ, అక్టోబర్ 25న రెండో పునఃప్రచురణ ఉంటుందని తెలిపారు. నమూనా--18 దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6 చివరి తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తారని, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. డిసెంబర్ 30న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ఈ షెడ్యూల్ ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలి





**-గిరిజన ఆవాసాల్లో సిమెంట్ కాంక్రీటు రహదారులు.**

**-మంత్రి సీతక్క.**

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 23:**

రైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షిత నిల్వ సదుపాయాలు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం గోదాముల నిర్మాణం చేపడుతూ రైతన్నకు అండగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో 7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్య గోదాము నిర్మాణానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి మండల రైతులకు ఉపయోగపడేలా భారీ సామర్థ్యంతో గోదాము నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. రైతులు పండించిన ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను నిల్వ చేసేందుకు సరైన వసతులు లేక రహదారులపై ఆరబెట్టాల్సి వస్తోందన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిల్వ సదుపాయాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. తాడ్వాయి మండలంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో మరో గోదాము నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో వ్యవసాయ విస్తీర్ణంతోపాటు పంట దిగుబడులు పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని గోదాముల నిల్వ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం నిర్మించనున్న గోదాము తాడ్వాయి మండల రైతులకు ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తుందని చెప్పారు. అక్టోబర్ నుంచి నిర్మాణ పనులకు అనుకూలమైన సమయం ప్రారంభమవుతున్నందున పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వచ్చే వర్షాకాలానికి ముందే గోదాము నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. గిడ్డంగుల సంస్థ అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేసి ఆరు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. గిరిజన ఆవాసాలు, ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ఇటీవల గిరిజన ఆవాసాల్లో సిమెంట్ కాంక్రీటు రహదారుల నిర్మాణానికి సుమారు 50 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గతంలో ఎస్సీ కాలనీలకు నిధులు కేటాయించామని, ప్రస్తుతం ఎస్టీ కాలనీల్లోనూ పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సౌకర్యం లేని మారుమూల గూడాల్లో ఇంటింటికీ వెలుగులు అందించేందుకు, తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వచ్చే పది రోజుల్లో ప్రారంభించి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. పర్యావరణానికి, అటవీ జంతువులకు ఇబ్బంది కలగకుండా గిరిజన ఆవాసాల్లో తాగునీరు, రాత్రిపూట వెలుతురు వంటి కనీస సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు ముందుకొస్తే ఐదు నుంచి పది ఎకరాల విస్తీర్ణంలో సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళా సంఘాలకు నెలకు రూ.5 లక్షల వరకు ఆదాయం లభించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచాయతీల వారీగా 50 లక్షల విలువైన పనులు చేపట్టేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ భూముల్లో పనులు, జల సంరక్షణ గుంతలు, ఇంకుడు గుంతలు, బోర్ల వద్ద నీటి పునరుద్ధరణ నిర్మాణాలు, ఇంటి ఆవరణ ప్రహరీలు వంటి ప్రజలకు ఉపయోగపడే పనులను ఎంపిక చేయాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ పనుల ప్రతిపాదనలు సిద్ధం చేస్తే నిధులు మంజూరు చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ సోమయ్య, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి బప్పా మోరియ





**పాలకుర్తి/తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య**

ఈరోజు మా బొడ్డిరెడ్డి ఇంటి నుండి మా ప్రియమైన మనవడు ఆరూశ్ రెడ్డి,లిరేయాన్ష్ రెడ్డి మరియు ప్రియమైన ముద్దుల మనవరాలు లిఅద్వికా రెడ్డి వినాయక లినిమజ్జనానికి బయలుదేరారు. చిన్న వయసులోనే భక్తితో, బాధ్యతతో గణనాథుడిని తీసుకెళ్తున్న వారిని చూస్తుంటే గుండె నిండిపోతోంది. ఇదే మా సంస్కృతి, ఇదే మా కుటుంబ వారసత్వం. విఘ్నేశ్వరుడు మా ఆరూశ్‌రెడ్డి, రేయాన్ష్ రెడ్డి , అద్వికా రెడ్డి లకు అష్ట ఐశ్వర్యాలు,ఆయురారోగ్యాలు, విజ్ఞానం, ఉజ్వల భవిష్యత్తు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. గణపతి బప్పా మోరియా, అగ్లే బరస్ తూ జల్దీ ఆ! – బొడ్డిరెడ్డి ప్రభాకర్ రెడ్డి – కుటుంబం, హనంకొండ.

## మండలంలోని వినాయక మండపాలను దర్శించుకున్న నాయకులు

**-సూర్య నాయక్ తండా, తుంకిమెట్ల, బొంరాస్ పేట్, మెట్లకుంట**



**బొంరాస్‌పేట్ – తెలంగాణ పత్రిక :**

బొంరాస్ పేట్ మండలం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బొంరాస్‌పేట్ మండలంలోని వివిధ గ్రామాలు, తండాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బుధవారం పలువురు నాయకులు, ప్రముఖులు సందర్శించారు. తుంకిమెట్ల, మెట్లకుంట, బొంరాస్‌పేట్, సూర్యానాయక్ తండా తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి పుష్పాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మండపాల వద్ద జరుగుతున్న ఉత్సవ కార్యక్రమాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో భక్తులు, నిర్వాహకులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. మండలంలోని గ్రామాలు, తండాల్లో వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు ఐకమత్యంతో పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సేవ్యా నాయక్, ఉప్పు జగదీశ్వర్, రాజారాం రెడ్డి, నాగరాజు, బాబయ్య నాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులు వారికి స్వాగతం పలికారు..

## భూలక్ష్మి చౌరస్తాలో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం

**బొంరాస్‌పేట్ – తెలంగాణ పత్రిక:**



బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని భూలక్ష్మి చౌరస్తాలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.ఎఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. మండపం వద్ద భక్తులతో సందడి నెలకొంది. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నప్రసాదాన్ని అందించారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, శాంతి నెలకొనాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అన్నప్రసాద కార్యక్రమానికి స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



# గుండె ఆపరేషన్ నిమిత్తమై నాలుగు యూనిట్ల రక్తం అందజేత

-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

కామారెడ్డి ,సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



హైదరాబాద్ లోని కిమ్స్ వైద్యశాలలో గుండె ఆపరేషన్ నిమిత్తమై గంగారం (75) కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఎం ఏ వాజిద్(ఏ ఆర్ కాన్స్టేబుల్), చెన్నబోయిన ప్రసాద్,పబ్బ ఆర్యన్,పర్ష తృషాల్ (సాఫ్ట్ వేర్ ఇంజనీర్)లు మానవతా దృక్పథంతో స్పందించి హైద్రాబాద్ కు వెళ్లి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. నిస్వార్ధంగా సేవ చేసే గొప్ప వ్యక్తులు రక్తదాతలని అన్నారు.రక్త దానానికి ముందుకు వచ్చిన రక్త దాతలకు అభినందనలు తెలియజేశారు.

# ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన దోమకొండమాజీ జెడ్పిటిసి

కామారెడ్డి ,సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఎన్ ఎస్ యు ఐ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు గా ఎంపికైన వెంకటేష్ గౌడ్ ను బుధవారం దోమకొండలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# బైపాస్ రోడ్డుపై ఆలుగడ్డల లారీ బోల్తా

-రాకపోకలకు ఇబ్బంది పడ్డ వాహనదారులు

కామారెడ్డి , సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మండలం టేక్రియాల్ శివారులో బైపాస్ రోడ్డుపై ఆలుగడ్డల లోడుతో వెళ్తున్న లారీ బుధవారం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ కు గాయాలయ్యాయి. నాగపూర్ నుంచి హైదరాబాద్ వైపు ఆలుగడ్డల లోడుతో వెళ్తున్న లారీ టేక్రియాల్ బైపాస్ రోడ్డు పై అదుపు తప్పి బోల్తా పడినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న దేవునిపల్లి పోలీసులు గాయపడిన డ్రైవర్, క్లీనర్ ను చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# భారీ వర్షాలు.. నేడు, రేపు పాఠశాలలకు సెలవులు

-అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆదేశాలు వర్తింపు

కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక):



K.V.K. RAGHAVA RAO,
Personal Assistant to
Minister for Revenue, Housing and
Information & Public Relations,
Government of Telangana

Off: Room No.10, Gr...
Dr. B.R. Ambedkar T...
Secretariat, Hyderaba...
Mobile No: 96522 34555
Phone No : 040-234510742, 23451074[illegible]

1 / 2

WIRELESS MESSAGE
No.73/M (REV.HOU.I&PR)/2026, DATED: 22-09-2026

TO
The District Collector, Bhadradri Kothagudem
The Commissioner of Police, Hyderabad/ Cyberabad/ Malkajgiri
The Superintendent of Police, Bhadradri Kothagudem

INFORMATION
The District Public Relation Officer, Bhadradri Kothagudem
The Project Director, Housing, Bhadradri Kothagudem

<>o<>

Sir,
THE TOUR PROGRAM OF Sri PONGULETI SRINIVASA REDDY garu, HON'BLE MINISTER FOR REVENUE, HOUSING AND INFORMATION & PUBLIC RELATIONS, GOVERNMENT OF TELANGANA IS AS FOLLOWS:

| | | | | |
|---|---|---|---|---|
| 23-09-2026 (Wednesday) | 08.30 AM | DEP | ITC GUEST HOUSE, SARAPAKA VILLAGE, BURGAMPAHAD MANDAL | By Road |
| | 08.40 AM | ARR | SREE SEETHA RAMACHANDRA SWAMY DEVASTHANAM, BHADRACHALAM VILLAGE & MANDAL ➢ Darshan of Lord Sree Seetha Ramachandra Swamy varu ➢ Visit to work site of development works of the Temple | |
| | 09.20 AM | ARR | SUB-COLLECTOR's OFFICE, BHADRACHALAM VILLAGE & MANDAL ➢ Review meeting with the officials concerned on ongoing development works of Sree Seetha Ramachandra Swamy Devasthanam, Bhadrachalam | |
| | 09.50 AM | DEP | BHADRACHALAM | By Road |
| | 10.00 AM | ARR | ITC GUEST HOUSE, SARAPAKA VILLAGE, BURGAMPAHAD MANDAL | |
| | 10.00 AM to 11.30 AM - Reserve | | | |
| | 11.30 AM | DEP | ITC GUEST HOUSE, SARAPAKA | By Road |
| | 12.00 PM | ARR | MARELLAPADU VILLAGE, ASWAPURAM MANDAL | |
| | 12.15 PM to 01.45 PM | | ➢ Inauguration Marellapadu Lift Irrigation Scheme along with Sri NALAMADA UTTAM KUMAR REDDY garu Hon'ble Minister for Irrigation & CAD, Food & Civil Supplies, Government of Telangana and Sri TUMMALA NAGESWARA RAO garu, Hon'ble Minister for Agriculture, Marketing, Co-operation and Handlooms & Textiles, Government of Telangana | |
| | 01.45 PM | DEP | HELIPAD AT PUMP HOUSE-I, OF SMLP, B.G.KOTHURU VILLAGE, ASWAPURAM MANDAL | By Air |
| | 02.40 PM | ARR | BEGUMPET AIRPORT, HYDERABAD | |
| | 02.45 PM | DEP | BEGUMPET AIRPORT | By Road |
| | 03.00 PM | ARR | Dr.B.R.AMBEDKAR TELANGANA STATE SECRETARIAT, HYDERABAD | |
| | (further program follows) | | | |

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలలకు సెప్టెంబర్ 23, 24 తేదీల్లో రెండు రోజులపాటు సెలవులు ప్రకటించారు. ఈ ఆదేశాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అన్ని పాఠశాలలకు తప్పనిసరిగా వర్తిస్తాయి. పాఠశాల ఏ యాజమాన్యానికి చెందినదైనా, ప్రభుత్వమైనా, ప్రైవేటైనా, రెసిడెన్షియల్ పాఠశాలైనా సెప్టెంబర్ 23, 24 తేదీల్లో తరగతులు నిర్వహించరాదు. విద్యార్థులను పాఠశాలకు పిలిపించరాదు. అలాగే, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలు ఈ సెలవు ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆదేశాల అమలును సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు (వీజూలు), రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, =జూలు పర్యవేక్షించాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రయాణించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేదా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సెలవు ఆదేశాలు సెప్టెంబర్ 23, 24 తేదీలకు మాత్రమే వర్తిస్తాయని, సెప్టెంబర్ 25 నుంచి పాఠశాలల నిర్వహణపై తదుపరి అధికారిక ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు సూచించారు.

# ఆయుర్వేద వైద్యాన్ని పల్లె ప్రజలకు చేరువ చేయాలి

-మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి.

-జాతీయ ఆయుర్వేద దినోత్సవ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 23:





ఆయుర్వేద వైద్య సేవలను మారుమూల గ్రామాల ప్రజలకు చేరువ చేయాలని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆయుష్ విభాగం అధికారులకు సూచించారు. 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం ములుగు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఆయుర్వేదం పురాతన వైద్య విధానమని, గ్రామీణ ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా శిబిరాలు నిర్వహించాలని అన్నారు. వర్షాకాలంతోపాటు రాబోయే కాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య సదుపాయాలు తక్కువగా ఉన్న మారుమూల గ్రామాలకు వైద్య బృందాలు వెళ్లాలని మంత్రి తెలిపారు. శిబిరాల తేదీలను ముందుగానే స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసి, ఎక్కువ మంది ప్రజలు సేవలు పొందేలా చూడాలన్నారు. ఈ నెల 27న చిన్నబోయినపల్లిలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య బృందం పాల్గొనాలని కోరారు. ఏటూరునాగారంలోని ఆయుర్వేద ఆసుపత్రికి సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఆసుపత్రికి పక్కా భవనాలు, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ బానోత్ రవిచందర్, వైద్య బృందం, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ టేకు కలపపై కొరడా

-అంకంపాలెం బీట్‌లో రూ.7.05 లక్షల విలువైన కలప పట్టివేత

-5.235 ఘనపు మీటర్ల టేకు కలప స్వాధీనం

-సమాచారం అందిన 24 గంటల్లోనే అధికారుల దాడి

-అనుమతులు లేకుండా కలప నిల్వ చేస్తే కఠిన చర్యలు

తెలంగాణ పత్రిక దమ్మపేట, సెప్టెంబర్ 23




అక్రమంగా టేకు చెట్లను నరికివేసి కలపను నిల్వ చేయడంపై అటవీశాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. కమాండ్ కేంద్రానికి అందిన సమాచారంతో దమ్మపేట అటవీ పరిధిలోని అంకంపాలెం బీట్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించి భారీగా టేకు కలపను స్వాధీనం చేసుకున్నారు. అంకంపాలెం బీట్‌లో అనుమతులు లేకుండా టేకు కలపను నిల్వ చేసినట్లు సమాచారం అందడంతో టాస్క్‌ఫోర్స్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దమ్మపేట అటవీ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. సమాచారం అందిన 24 గంటల్లోనే కలపను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అధికారులు నిర్వహించిన కొలతల్లో 57 టేకు దుంగలు 2.775 ఘనపు మీటర్లు, 44 టేకు సాన్ సైజులు 2.460 ఘనపు మీటర్లు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 5.235 ఘనపు మీటర్ల టేకు కలప, సుమారు రూ.7.05 లక్షల విలువైన అటవీ సంపదను స్వాధీనం చేసుకున్నారు.

**రైతు వద్ద కొనుగోలు చేశానన్నా తప్పదు**

కలపను నిల్వ ఉంచిన వ్యక్తిని విచారించగా రైతు వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే కలపకు సంబంధించిన అనుమతులు, చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయా అనే అంశంపై విచారణ కొనసాగిస్తున్నారు. అనుమతులు లేకుండా నరికిన చెట్ల నుంచి వచ్చిన కలపను కొనుగోలు చేసినా, నిల్వ చేసినా చట్టబద్ధత రాదని అధికారులు స్పష్టం చేశారు. కలప కొనుగోలు చేసే వారు దాని మూలం, అనుమతులు, రవాణా పత్రాలను పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారు.

**అక్రమ కలపపై నిరంతర నిఘా**

జిల్లాలో అటవీ సంపదకు నష్టం కలిగించే అక్రమ నరికివేత, కలప నిల్వ, రవాణాపై కమాండ్ కేంద్రం ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న కలపను అంకంపాలెం బీట్ అధికారి ఏ.పార్వతి సురక్షితంగా భద్రపరిచారు. ఘటనపై అటవీ చట్టాల ప్రకారం తదుపరి చర్యలు కొనసాగుతున్నాయి. తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ అధికారి శ్రీనివాస్, విభాగాధికారులు లోకనాదం, ప్రసాద లింగం, బీట్ అధికారి రాములు, దమ్మపేట అటవీశాఖ అధికారి శ్రీను, బీట్ అధికారులు పార్వతి, కాంతారావు, రాజారమేష్‌తో పాటు ఇతర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# భోగ్ భాండారోకు భారీగా తరలిరావాలి: గోర్ సేన

-సేవాలాల్ మహారాజ్ మహాభోగ్ భాండారోను విజయవంతం చేయాలి: గోర్ సిక్వాడి

తాండూర్ - తెలంగాణ పత్రిక :



సత్గురు సేవాలాల్ మహారాజ్ మహాభోగ్ భాండారో పూజ కార్యక్రమాన్ని ఈనెల 27న ఆదివారం తాండూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించనున్నట్లు గోర్ సిక్వాడి--రాష్ట్రీయ గోర్ సేనా నిర్వాహకులు తెలిపారు. తాండూర్‌లోని సింధు డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న వినాయక కన్వెన్షన్ హాల్‌లో కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సత్గురు సేవాలాల్ మహారాజ్‌ను కొలిచే భక్తులు, బంజారా సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. తాండూర్ నియోజకవర్గంతో పాటు వికారాబాద్ జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, యువతీ యువకులు, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వివిధ వర్గాల ప్రతినిధులు కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. మహాభోగ్ భాండారో పూజ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. సత్గురు సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. బంజారా సమాజంలో సత్గురు సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన బోధనలు, సేవా భావం, ఐక్యత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, యువత సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా గోర్ సేన ప్రతినిధులు మాట్లాడుతూ.. కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రజలు ఒకే వేదికపైకి వచ్చి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. సమాజ ఐక్యతను చాటేలా పెద్ద సంఖ్యలో పాల్గొని మహాభోగ్ భాండారో పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమ వివరాలు: ఈనెల 27న ఆదివారం తాండూర్‌లోని వినాయక కన్వెన్షన్ హాల్‌లో సత్గురు సేవాలాల్ మహారాజ్ మహాభోగ్ భాండారో పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గోర్ సిక్వాడి--రాష్ట్రీయ గోర్ సేనా నిర్వాహకులు తెలిపారు. వికారాబాద్ జిల్లా పరిధిలోని ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన శిగ రాములు కుటుంబాన్ని ఆదుకోవాలి

-ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగూరి గోవింద్

తెలంగాణ పత్రిక, సూర్యాపేట సెప్టెంబర్ 23



సూర్యాపేట జిల్లా చివ్వెంల గ్రామానికి చెందిన శిగరాములు వయసు 58 సంవత్సరాలు వారు రోజువారీగా కులవృత్తి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడినాడు అతనికి పక్క టెముకలు 3 విరిగి తుంటి భాగాన బలంగా దెబ్బలు తగిలి నిస్సాయక స్థితిలో పడి ఉండగా పక్కనే ఉన్న గీత కార్మికులు అతని నీ ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు అతన్ని సూర్యాపేట జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగూరి గోవిందు హాస్పిటల్ కి చేరుకొని రాములు కు తక్షణమే 10 లక్షల ఎక్స్గ్రేషియో వెంటనే ఇవ్వాలని అతనిని నమ్ముకుని కుటుంబం భార్య నలుగురు పిల్లలు ఉన్నారని వెంటనే ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోరారు వారి వెంట కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉయ్యాల నగేష్ గుణగంటి కృష్ణ జేరిపోతుల కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు సిగనర్సయ్య గుండ గాని శ్రీనివాస్ బొమ్మగాని మారయ్య కారింగుల సైదమ్మ చివ్వెంల సొసైటీ అధ్యక్షులు శివ పిచ్చయ్య శిగ సత్తి మరియు వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన వారిలో ఉన్నారు

# కీలక మౌలిక సదుపాయాల రక్షణకు సిఐఎస్ఎఫ్

**– ఐఐటి కాన్పూర్ మధ్య కీలక ఒప్పందం**

శంషాబాద్,సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక.






దేశంలోని కీలక, వ్యూహాత్మక మౌలిక సదుపాయాల రక్షణను మరింత పటిష్టం చేసేందుకు కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సిఐఎస్ఎఫ్ కీలక అడుగు వేసింది. సైబర్ సెక్యూరిటీ మరియు డ్రోన్/యాంటీ–డ్రోన్ టెక్నాలజీలో తన సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు సిఐఎస్ఎఫ్ ప్రతిష్టాత్మక ఐఐటి కాన్పూర్‌తో అధికారికంగా అవగాహన ఒప్పందం యంఓయు కుదుర్చుకుంది. సైబర్ సెక్యూరిటీ ఒప్పందం: ఈ ఒప్పందం ద్వారా సిఐఎస్ఎఫ్ సిబ్బందికి సైబర్ భద్రతపై ప్రత్యేక శిక్షణ లభించనుంది. కీలక మౌలిక సదుపాయాల పరిరక్షణ, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సంఘటనల ప్రతిస్పందన, విపత్తుల పునరుద్ధరణ మరియు కొత్తగా వస్తున్న సైబర్ ముప్పులను ఎదుర్కోవడం పై శిక్షణ ఇస్తారు. ఐఐటి కాన్పూర్ పూర్తి ఉచితంగా అందజేయనుంది. తద్వారా కీలక సంస్థలలో వ్యతిరేకంగా సంసిద్ధత మరింత బలోపేతం కానుంది.

**డ్రోన్ మరియు యాంటీ–డ్రోన్ ఒప్పందం:**

పెరుగుతున్న డ్రోన్ ముప్పులను దృష్టిలో ఉంచుకుని రెండో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం యూఏవి కార్యకలాపాలు, డ్రోన్ ఫోరెన్సిక్స్ మరియు కౌంటర్ – యూఎఎస్ సాంకేతికతలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే ఉమ్మడి పరిశోధనలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు, అధునాతన సిమిలేటర్లు, ఫోరెన్సిక్ సౌకర్యాల అభివృద్ధితోపాటు స్వదేశీ సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించనుంది. దేశ భద్రతకు ఈ ఒప్పందం ఒక మైలురాయిగా నిలుస్తుందని సిఐఎస్ఎఫ్ వర్గాలు తెలిపాయి.

# నాటి ఆత్మహత్యల సిరిసిల్ల నుంచి నేటి మోడల్ సిరిసిల్లగా రూపాంతరం

**–కేటీఆర్ విజన్ కోట్లాది నిధులతో కొత్త చరిత్ర.. రాష్ట్రవ్యాప్త పద్మశాలీల గుండెల్లో నిలిచిన నాయకుడు.!**

తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం



ఒకప్పుడు సిరిసిల్ల పేరు వింటేనే ఆకలి కేకలు, ఉపాధి లేక నేతన్నల ఆత్మహత్యలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన కుటుంబాలు, వేలాదిగా సూరత్, బొంబాయి, భీవండి, షోలాపూర్ నగరాలకు సాగిన విషాద వలసలే గుర్తుకొచ్చేవి. తెలంగాణ రాష్ట్రంలో మరే నియోజకవర్గంలో లేని విధంగా కేటీఆర్ రాకముందు సిరిసిల్లలో నేత కార్మికులు ఆకలికి తాళలేక ప్రాణాలు వదిలిన పరిస్థితులు నెలకొన్నాయి. పవర్ లూమ్ మగ్గం చప్పుడు ఆగిపోతే ఇళ్లలో పొయ్యి వెలిగేది కాదు. కానీ స్వరాష్ట్ర ఆవిర్భావం తర్వాత కేటీఆర్ గారి రాకతో సిరిసిల్ల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. నాటి విషాదకర పరిస్థితుల నుంచి నేటి వైభవ స్థితికి సిరిసిల్ల చేరుకుందంటే దానికి కేటీఆర్ గారి విజన్, అపరిమితమైన ప్రజా సంక్షేమ ధ్యేయమే ప్రధాన కారణం. ఆదుకున్న బతుకమ్మ చీరల ఆర్డర్లు ఆర్థిక స్వావలంబన తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జౌళి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేటీఆర్ గారు, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పునర్వైభవానికి శ్రమించారు. నాడు ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంతో బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసే కోటి చీరల ఆర్డర్లను, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫారాలు, రంజాన్, క్రిస్మస్ వస్త్రాల తయారీ బాధ్యతను నేరుగా సిరిసిల్ల పవర్ లూమ్ కార్మికులకే అప్పగించారు. కోట్లాది రూపాయల విలువైన ఆర్డర్లు లభించడంతో కార్మికులకు ఏడాది పొడవునా నిరంతర ఉపాధి లభించింది.

**రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీల సంక్షేమం 50 ఉచిత విద్యుత్, పెన్షన్లు:**

కేటీఆర్ గారు కేవలం సిరిసిల్ల నియోజకవర్గానికే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీల సంక్షేమానికి పెద్దపీట వేశారు. పవర్ లూమ్‌లు, హ్యాండ్‌లూమ్‌లకు 50% విద్యుత్ సబ్సిడీ కల్పించి నేత కార్మికులపై భారాన్ని తగ్గించారు. వృద్ధాప్యంలో ఉన్న నేత కార్మికులకు ఆసరా పెన్షన్లు అందించి ఆదుకున్నారు. రైతు బీమా తరహాలోనే రూ. 5 లక్షల ప్రమాద రక్షణ కల్పించే నేతన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టి వేలాది కుటుంబాలకు సామాజిక భద్రతను అందించారు. నేతన్నకు చేయూత పథకం ద్వారా కార్మికులకు పొదుపు మొత్తాన్ని రెట్టింపు చేసి ఆర్థికంగా చేయూతనిచ్చారు. దీంతో సిరిసిల్లలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీయులందరూ కేటీఆర్ గారిని తమ ఇంటి దేవుడిగా భావించారు.

**మౌలిక వసతుల విప్లవం అపారల్ ఉ టెక్స్టైల్ పార్కులు:**

సిరిసిల్ల నేత కార్మికులను యజమానులుగా మార్చాలనే లక్ష్యంతో కేటీఆర్ గారు వందలాది కోట్లతో బృహత్తర ప్రాజెక్టులను తీసుకువచ్చారు. 174 కోట్ల రూపాయల వ్యయంతో 60 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పెద్దూర్ వద్ద అపారల్ పార్క్‌ను ఏర్పాటు చేశారు. గోకల్‌దాస్ ఇమేజెస్, షాపర్స్ స్టాప్ వంటి ప్రముఖ సంస్థలను సిరిసిల్లకు ఆహ్వానించారు. ఇక్కడ తయారైన దుస్తులు నేరుగా న్యూయార్క్ వంటి ఖండాంతరాలకు ఎగుమతి కావడం మేడ్ ఇన్ సిరిసిల్ల బ్రాండ్‌కు నిదర్శనం. మగ్గాల ఆధునికీకరణ, ఆధునిక రంగుల అద్దకం కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రపంచ స్థాయి వస్త్ర ఉత్పత్తి కేంద్రంగా సిరిసిల్లను తీర్చిదిద్దారు.

**వలసల స్థానం నుంచి.. ఇతర రాష్ట్రాల వర్కర్లకు ఉపాధి నిలయంగా:**

ఒకప్పుడు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన మన వాళ్లు తిరిగి స్వగ్రామాలకు చేరుకోవడమే కాకుండా, నేడు బీహార్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలోని మాలేగావ్ వంటి రాష్ట్రాల నుండి వందలాది మంది కార్మికులు ఉపాధి వెతుక్కుంటూ సిరిసిల్లకు వస్తున్నారు.

**వరుసగా ఐదు చారిత్రాత్మక విజయాలు -- ప్రజామోదానికి నిదర్శనం:**

సిరిసిల్లను అభివృద్ధిపథంలో నడిపించిన కేటీఆర్ గారి నాయకత్వానికి నియోజకవర్గ ప్రజలు వరుసగా ఐదుసార్లు బ్రహ్మరథం పట్టారు. 2009 మే 16న వెలువడిన సాధారణ ఎన్నికల ఫలితాల్లో కేటీఆర్ గారు తొలిసారి శాసనసభ్యుడిగా 171 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. 2010 జులై 30న వెలువడిన ఉప ఎన్నికల ఫలితాల్లో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా రాజీనామా చేసి, తిరిగి 68,219 ఓట్ల భారీ మెజారిటీతో రెండవసారి విజయం సాధించారు. 2014 మే 16న తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన తొలి ఎన్నికల ఫలితాల్లో 53,004 ఓట్ల భారీ మెజారిటీతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018 డిసెంబరు 11న వెలువడిన సాధారణ ఎన్నికల ఫలితాల్లో రికార్డు స్థాయిలో 89,009 ఓట్ల మెజారిటీ సాధించి నాలుగోసారి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 2023 డిసెంబరు 3న వెలువడిన సాధారణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థిపై 29,687 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించి వరుసగా ఐదోసారి సిరిసిల్ల శాసనసభ్యుడిగా గెలిచి సరికొత్త చరిత్ర సృష్టించారు. విధ్వంసం నుంచి వికాసం వైపు, కన్నీళ్ల నుంచి కొత్త వెలుగుల వైపు పయనించిన సిరిసిల్ల ప్రగతి ప్రస్థానం దేశానికే ఆదర్శంగా నిలిచింది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, పద్మశాలీల సంక్షేమానికి సరికొత్త అర్థం చెప్పిన కేటీఆర్ గారి కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుంది.

# పవర్ లూమ్ గుండెచప్పుడు రేవంత్ రెడ్డి రాక కోసం ఉవ్విళ్లూరుతున్న సిరిసిల్ల నేతన్నల గుండెల్లో కొండంత ఆశ

తెలంగాణ పత్రిక సిరిసిల్ల



ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు వస్తున్నారనే వార్త విన్న మరుక్షణం నుంచే ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. ఎప్పుడెప్పుడా అని రేవంత్ రెడ్డి కోసం ఎదురు చూస్తున్న సిరిసిల్ల నేల నేడు ఆనందంతో పులకరిస్తోంది. సిరిసిల్ల పవర్ లూమ్ రంగానికి ప్రాణాధారమైన మొత్తం ఆరు అనుబంధ రంగాలు వైండింగ్ కండలు చుట్టడం, సైజింగ్, వార్పింగ్ డైయింగ్ రంగులు అద్దడం, ప్రాసెసింగ్, మరియు క్లాత్ కటింగ్ ప్యాకింగ్ విభాగాలు నేడు ఆనందోత్సాహాలలో మునిగిపోయాయి. నేతా కార్మికులు, ఆసాములు, యజమానులు, డైయింగ్ వర్కర్లు, వాయిపన్ కార్మికులు, కండలు చుట్టే మహిళలు.. ఇలా ఆరు రంగాలలోని ప్రతీ ఒక్కరి ముఖాల్లోనూ చెరగని చిరునవ్వులు, చెప్పలేనంత సంతోషం వెల్లివిరుస్తున్నాయి. నేతన్నల గడప గడపనా ఆశల పల్లకి ఊగుతోంది. ముఖ్యంగా పద్మశాలి సమాజం అంతా ఏకమై, రేవంత్ రెడ్డి పాలనకు, ఆయన నాయకత్వానికి జేజేలు పలుకుతూ ప్రశంసల జల్లు కురిపిస్తోంది. మా నేతన్నల కష్టాలు తెలిసిన నాయకుడు, కార్మికుల ప్రతి సమస్యపై ఆప్యాయంగా స్పందించే ప్రియతమ సీఎం రేవంత్ రెడ్డి" అని పద్మశాలి బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు ఏ కష్టం వచ్చినా ముందు నిలిచి, చేనేత–జౌళి రంగానికి కొత్త ఊపిరి పోసేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్న రేవంత్ రెడ్డిపై నేతన్నలు ఎనలేని ప్రేమాభిమానాలను కనబరుస్తున్నారు. పవర్ లూమ్ మరియు దాని ఆరు అనుబంధ రంగాలను ఆదుకోవడంలో, నేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కొనియాడుతూ పద్మశాలి సోదరులు సంబరాలు జరుపుకుంటున్నారు. "మా బతుకులకు భరోసానిచ్చి, మగ్గం శబ్దానికి మళ్లీ జీవం పోసిన నిజమైన ప్రజాబంధువు రేవంత్ రెడ్డి" అని నేతా కార్మికులు గర్వంగా చెప్పుకుంటున్నారు. ఈ భారీ బహిరంగ సభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల నేతన్నల భవిష్యత్తు కోసం ఎలాంటి వరాల జల్లు కురిపిస్తారో అని సర్వత్రా తీవ్ర ఆసక్తి నెలకొంది. నేత కార్మికులపై ప్రశంసలు కురిపిస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రకటిస్తారని, పవర్ లూమ్ పరిశ్రమకు సరికొత్త దిశానిర్దేశం చేస్తారని ఇక్కడి ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో సిరిసిల్ల నేత పరిశ్రమ పూర్వవైభవాన్ని సంతరించుకోవడమే కాకుండా, ప్రతీ కార్మికుడి ఇంట్లో సిరిసంపదలు తాండవిస్తాయని పద్మశాలి సమాజం పూర్ణ విశ్వాసంతో ఉంది. ఈ నెల 30న జరిగే సభ సిరిసిల్ల చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని నేతన్నలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## కమలా నెహ్రూ ఆసుపత్రిలో ఘనంగా 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం

**-ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ఆయుర్వేదం.. డాక్టర్ హరికృష్ణ**




తెలంగాణ పత్రిక , సెప్టెంబర్ 23, నాగార్జునసాగర్ టౌన్:

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి హోమియో డిస్పెన్సరీలో బుధవారం 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హోమియో వైద్యులు డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆసుపత్రి సీఎంఓ డాక్టర్ హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఆయుర్వేదం భారతదేశానికి చెందిన ప్రాచీన వైద్య విధానమని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు వ్యాధుల నివారణకు ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల ఆహారం, ప్రకృతితో అనుసంధానం వంటి అంశాలకు ఆయుర్వేదం ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. ప్రజల్లో ఆయుర్వేద వైద్య విధానంపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. 2026లో 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని సెప్టెంబర్ 23న నిర్వహిస్తున్న సందర్భంగా "ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ఆయుర్వేదం" అనే ప్రధాన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ డాక్టర్ హరికృష్ణ, హోమియో వైద్యులు డాక్టర్ అశోక్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ పలీనా, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి నిమజ్జన వూరేగింపులో దళిత యువకుడి మీద కత్తులతో దాడి



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23 మాడుగులపల్లి:

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని కుక్కడం గ్రామంలో మంగళ వారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది వినాయక శోభయాత్ర ఊరేగింపు జరుగుతున్న సమయంలో ఒక యువకుడిపై కొందరు వ్యక్తులు దారుణంగా దాడి చేసి, గొంతు కోసి హతమార్చేందుకు ప్రయత్నించిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి కుక్కడం గ్రామంలో వినాయక నిమజ్జన శోభయాత్ర వైభవంగా సాగుతోంది ఊరేగింపు గ్రామంలోని బస్టాండ్ సమీపానికి చేరుకోగానే, పోతపాక సాయి అనే యువకుడిపై కొందరు వ్యక్తులు ఒక్కసారిగా దాడికి దిగారు తీవ్ర ఆవేశంతో సాయి గొంతు కోసేందుకు యత్నించడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే రక్తపుమడుగులో ఉన్న సాయిని చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం అతను ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై సమాచారం అందు కున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు పాత కక్షల కారణంగానే ఈ దాడి జరిగిందా? లేక శోభయాత్రలో తలఎత్తిన గొడవల వల్ల జరిగిందా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు దాడికి పాల్పడిన వారిని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## శంకర్ నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**-తోపుచర్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని నిరంజన్ డిమాండ్.**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23 మాడుగులపల్లి:



ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని మాడుగులపల్లి మండలం తోపుచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని నిరంజన్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు పార్టీకి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శంకర్ నాయక్కు తగిన గుర్తింపుగా మంత్రి పదవి ఇవ్వాలని కోరారు ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ఈ ప్రాంతం మరిన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.